తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యపేట | యాద్రాద్రి భువనగిరి

శుక్రవారం 22 ఆగష్టు 2025 | పేజీలు : 8

Follow :





# గోదావరి తగ్గుముఖం

## భద్రాచలం వద్ద నిలకడగా గోదావరి ఉధృతి..

- సాయంత్రం 6 గంటలకు 51.90 అడుగుల గోదావరి నీటిమట్టం..
- పలు ప్రాంతాలకు రాకపోకలు బంద్..
- కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు, అప్రమత్తమైన అధికారులు..

**భద్రాచలం ఆగష్టు 21 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం వద్ద గోదావరి వరద ఉగ్రరూపంలో పొంగి ప్రవహించి సాయంత్రం నాలుగు గంటలకు 51.90 అడుగుల చేరుకొని అక్కడి నుండి శాంతించింది. సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు 51. 9 0 అడుగుల వద్ద మూడు గంటల పాటు ఉన్నది. అయితే ఎగు ప్రాంతంలో గోదావరి వరద తగ్గుతూ ఉండటంతో భద్రాచలం వద్ద కూడా తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. భద్రాచలం వద్ద బుధవారం ఉదయం 10 గంటలకు 43 అడుగులకు చేరుకోగానే మొదటి ప్రమాద హెచ్చరిక, రాత్రి 10 .5 గంటలకు 48 అడుగులు చేరుకోగానే

మిగతా 11లో



### తిరుమలాయ పాలెం మండలం

# అభివృద్ధికి 39 కోట్లు

## మంత్రి పొంగులేటి

**పాలేరు ఆగస్టు (21) జనంసాక్షి**

తిరుమ లాయపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు 39 కోట్లు శంకుస్థాపన లు కొన్ని ప్రారంభాలు కొన్ని చేసిన రాష్ట్ర రెవిన్యూ సమాచార గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దమ్మాయిగూడెం నుండి కాకరవాయి రోడ్డు లో స్లాబ్ వంతెన లు అలాగే పాలేరు మరిపెడ బంగ్లా రోడ్లు రెండు స్లాబ్ వంతెన లు సుబ్లేడ్ లో మరిపెడ బంగ్లా పాలేరు రోడ్డుకు సైడ్ డ్రైవ్ సబ్లెడ్లో అంతర్గత సిసి రోడ్లు సుబ్లైడ్ నుండి లక్ష్మీదేవిపల్లి తండా వరకు సుబ్లైడ్ నండి ఇస్లావత్ తండ వరకు సుబ్లేడ్ నుండి మావోల తండా వరకు సుబ్లైడ్‌లో ఎస్.సి హాస్టల్ శంకుస్థాపన ఇలా 39కోట్ల పనులకు శంకుస్థాపనలు కొన్ని ప్రారంభం చేసిన మంత్రి పిండిపోల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైకిల్ పంపిణీ సుమారు 93.అలాగే పిండిపోల్ లో చదువుకుంటున్న మగపిల్ల లకు 9మందికి అక్కడ టీచర్ సిఫార్స్ మేరకు వారికి ఇస్తానని చెప్పారు. ఈ కార్యాక్రమంలో జిల్లా కలెక్టర్ నరేష్ రెడ్డి చావ శివరామ కృష్ణమంగీలాల్ బెల్లం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో ప్రవేశానికై

# దరఖాస్తులు ఆహ్వానం

◆జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

2

## జినుకల ప్రభాకర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే

**రామన్నపేట, ఆగస్టు 21 (జనంసాక్షి):**



కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సీనియర్ న్యాయవాది జినుకల ప్రభాకర్ స్వల్ప అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుడంగా గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసిలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్ నాయకులు గోదాసు పృథ్వీరాజ్, రామిని రమేష్, అక్రమ్ తదితరులు ఉన్నారు.

# నాణ్యమైన వస్త్రాలు విక్రయించి ప్రజల మన్ననలు పొందాలి

◆ గండూరి షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

2



## గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**



గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.గురువారం కలెక్టరేట్ లో జిల్లా ఎస్పీ కె.నరసింహా, అదనపు కలెక్టర్ పి.రాంబాబు తో కలిసి శాంతి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, మండపాలలో షార్ట్ సర్క్యూట్స్ జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.పంచాయతీ అధికారుల,మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు నిర్వహించాలని,చిన్నపిల్లలకి వృద్ధులకి నిమజ్జనం వద్ద ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.నిమజ్జనం అయిపోగానే వాహనాలు వెళ్లిపోయేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని మున్సిపాలిటీలలో శోభయాత్రని నిర్వహించేటప్పుడు చెట్లు అడ్డు తగలకుండా కొమ్మలు తొలగించాలని, రోడ్లపై గుంటలు పుడ్చాలని,స్పీడ్ బ్రేకర్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. భక్తులకు త్రాగునీరు వసతి కల్పించాలని,నిమజ్జనం చేసే ప్రదేశాలకు రూట్ మ్యాప్ తయారు చేయాలని అన్నారు.నిమ్మజనం చేసే ప్రదేశాలలో వాహనాలు ప్రవేశించేందుకు, బయటికి వెళ్లేందుకు వేరువేరుగా రోడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రతి ఒక్కరూ పండుగను ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకునే విధంగా సహకరించాలని కోరారు. జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ ప్రజలను రక్షించేందుకు పోలీస్ శాఖ ముందుగా ఉంటుందని, శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆన్ లైన్ లో రిజి స్ట్రేషన్ చేసుకుంటే దాన్ని తగినట్లు గా ఏర్పాట్లు చేయడం జరుగుతుం ద న్నారు.పోలీస్ స్టేషన్ లో గాని మొబైల్ ద్వారా గాని ఆన్ లైన్ లో ప్రతి మండపాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని

మిగతా 7లో

## అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో ప్రవేశానికై దరఖాస్తులు ఆహ్వానం

◆ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**హుజూర్‌నగర్, ఆగస్టు 21 (జనం సాక్షి) :** అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో 2025- 27 విద్యా సంవత్సరానికి గాను వివిధ కోర్సులలో ప్రవేశానికై అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పాసై ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 28లోగా ఆయా కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలు యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని, 4.0 ఇండస్ట్రీ మిషనరీ పై రియల్ టైం ప్రాక్టికల్ ట్రైనింగ్‌ను ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇంతకుముందు ఎప్పుడు లేనటువంటి అత్యాధునిక మిషనరీతో ఈ అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఈ ఏటీసీలలో ప్రవేశం పొందిన అభ్యర్థులు అత్యాధునిక మిషన్లపై పై పని చేస్తూనే పని నేర్చుకోవచ్చుని, అనంతరం ఉద్యోగాలు, సొంత వ్యాపారం చేసుకోవడానికి కోర్సులను రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. ఆయా కోర్సుల వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ కోర్స్ లో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ లో 40 సీట్లు, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్ కోర్సులో 20 సీట్లు , వర్చువల్ అనాలసిస్, డిజైనర్ కోర్సు లో 24 సీట్లు , సిఎన్ సి మిషన్ టెక్నీషియన్ కోర్సులో 24 సీట్లు , మెకానికల్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులో 24 సీట్లు ఖాళీ ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. పై పోస్టులలో ప్రవేశం పొందేందుకు అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు దరఖాస్తుతో పాటు, ఎస్ఎస్‌సి మార్కుల జాబితా, ట్రాన్స్ఫర్ సర్టిఫికేట్,(టిసి) ఆధార్, కులం ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్, మొబైల్ నెంబర్ తో పాటు, ఈ-మెయిల్ అడ్రస్ ను తప్పనిసరిగా ఇవ్వాలని కలెక్టర్ వెల్లడించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన జిల్లాకు చెందిన, ఆసక్తి ఉన్న అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 28 లోగా వెబ్ సైట్ telangana.gov.in ద్వారా పంపించాలని కోరారు. పూర్తి వివరాలకు 9441993390, 8919234137 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## సద్దలచెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందించాలి



**సూర్యాపేట ప్రతినిధి, ఆగస్టు 21 (జనంసాక్షి) :** సద్దలచెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.గురువారం సూర్యాపేట పట్టణంలోని సద్దలచెరువును జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు పక్కన ఖాళీ ప్రదేశంలో పిచ్చి మొక్కలను తొలగించి, అందమైన పూల మొక్కలు నాటి ఆహ్లాదకర వాతావరణం సృష్టించాలని ఆదేశించారు.మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ ప్రకారం సద్దల చెరువు పరిధి ఎక్కడ వరకు ఉందని మున్సిపల్ కమిషనర్ ను, సద్దల చెరువు ఎఫ్టీఎల్ పరిధి ఎక్కడి వరకు ఉందో ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఖాళీ ప్రదేశంలో పర్యాటక శాఖ పరంగా ఏ విధంగా అభివృద్ధి చేయవచ్చో పర్యాటకశాఖ ఏఈని నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, డీఎస్పీ ప్రసన్నకుమార్, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, ఇరిగేషన్ డిఈ పాండు నాయక్,టూరిజం ఏఈ మణికంఠ,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు నాణ్యమైన శిక్షణను అందించాలి

◆ నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి



**ఆర్మూర్, ఆగస్టు 21 (జనంసాక్షి) :** మహిళలు, యువతులకు విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా నాణ్యమైన శిక్షణ అందించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆర్మూర్ మండలం పెర్కిట్ లో కొనసాగుతున్న మహిళా, శిశు వికాస కేంద్రం (మహిళా ప్రాంగణం)లో కలెక్టర్ అధ్యక్షతన గురువారం సలహా సంఘ సమావేశం జరిగింది. ఈ కేంద్రం ద్వారా అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, పనితీరు గురించి సమావేశంలో చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ (ఎం.పి.హెచ్.డబ్ల్యు), టైలరింగ్, కమ్యూనిటీ హెల్త్ వర్కర్, బ్యూటీషియన్, కంప్యూటర్, ఐ.టీ సెక్టార్ తదితర కోర్సులలో కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమాల గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని కోర్సులలో పూర్తి స్థాయిలో సీట్లు భర్తీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, అనాధలు, ఒంటరి మహిళలు, స్వధర్ హోం లలో ఉండే వారు, నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలు, యువతులకు ప్రవేశాలలో ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ సూచించారు. 63 వ నెంబర్ జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న మహిళా ప్రాంగణం స్థలాన్ని స్వయం సహాయక మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం అద్దె ప్రాతిపదికన అందించే ప్రతిపాదనలపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ప్రాంగణానికి వచ్చే ప్రధాన రహదారిలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించాలని, ప్రాంగణం పరిసరాలలోని పిచ్చి మొక్కలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు ను ఆదేశించారు. సమావేశం అనంతరం కలెక్టర్ తరగతి గదులను సందర్శించి, వివిధ కోర్సులలో శిక్షణ పొందుతున్న వారికి పలు సూచనలు చేశారు. శిక్షణ పొందడమే కాకుండా, మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాల గురించి అవగాహన ఏర్పరచుకోవాలని సూచించారు. సమావేశంలో మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ ఇందిర, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సురేష్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగురావు, బీ.సీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వస్త్రాలు విక్రయించి ప్రజల మన్ననలు పొందాలి

◆ గండూరి షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి




**సూర్యాపేట ప్రతినిధి, ఆగస్టు 21 (జనంసాక్షి) :** నాణ్యమైన వస్త్రాలు విక్రయించి వినియోగదారుల మన్ననలు పొందుతూ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజి రోడ్డులో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ నూతనంగా ఏర్పాటు చేసిన గండూరి షాపింగ్ మాల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.మహిళలు, పురుషులు మెచ్చేలా సరికొత్త మోడల్స్ ను పరిచయం చేస్తూ 30సంవత్సరాల విశేష అనుభవంతో గండూరి షాపింగ్ మాల్ ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. అందరికి అందుబాటు ధరలలో నాణ్యమైన వస్త్రాలను విక్రయిస్తూ వినియోగదారుల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.గండూరి షాపింగ్ మాల్ సేవలను సూర్యాపేట జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా గండూరి షాపింగ్ మాల్ నిర్వాహకులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు గండూరి కృపాకర్, మాజీ కౌన్సిలర్ గండూరి పావనిలను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గండూరి శంకర్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, వస్త్ర వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి




**దేవరకొండ, ఆగస్టు 21 (జనవరి సాక్షి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని గణేష్ మండపాల ఏర్పాటు నిర్వాహకులు ముందస్తుగా అనుమతి తీసుకోవాలని దేవరకొండ ఏఎస్పీ పి.మౌనిక, ఐపిఎస్, ఆర్డిఓ ఎస్ రమణారెడ్డి సూచించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో పోలీస్,రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, మున్సిపాల్, అగ్నిమాపక శాఖల ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ, అన్ని మతాల మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏఎస్పి మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలనని, మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాక్యలు ఎవరు చేసినా, సోషల్ మీడియాలో పుకార్లు సృష్టించినా, అసత్య ప్రచార సందేశాలు పంపిన సోషల్ మీడియా పై ప్రత్యేకంగా నిఘా ఉంటుందన్నారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తే ఎవరిని ఉపేక్షించమని హెచ్చరించారు. ఆర్డీవో రమణారెడ్డి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా హిందూ ముస్లిం భాయి భాయి అన్నట్టు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. గణేష్ మండపాలలో తొమ్మిది రోజులపాటు విద్యుత్ సరఫరా కోసం సంబంధిత శాఖ ద్వారా అనుమతులు తీసుకుని విద్యుత్ అధికారుల సూచనలు పాటిస్తూ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ డిఈ విద్యాసాగర్ సూచించారు. సీఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద శబ్ద కాలుష్యం లేకుండా ఉండే విధంగా కేవలం స్పీకర్లను వాడాలని,లౌడ్ స్పీకర్లను, డీజేలను ఎట్టి పరిస్థితులలో ఉపయోగించకూడదన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రతిరోజు పెట్రోలింగ్ నిర్వహిస్తామని అన్నారు. అన్ని విధాలుగా సమన్వయం చేస్తూ ప్రజానీకానికి ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా నిమజ్జనం ప్రశాంతంగా జరగాలని, వినాయక చవితి ఉత్సవాలలో నిర్వాహకులు భక్తిరసమైన పాటలను మాత్రమే పెట్టాలని, అలా కాకుండా సినిమా మాటలు పెట్టి పవిత్రతను దెబ్బతీయరాదనీ అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఇరు వర్గాల మతపెద్దలు మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల దృశ్య సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతులను కల్పించాలని, గణేష్ నిమజ్జనానికి భక్తులకు, ఇతర మతస్తులకు ఇటువంటి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మతాలకు అతీతంగా శాంతి భద్రతలకు విగాథం కలిగించకుండా నవరాత్రులను జరుపుకుంటామని భరోస ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో డానియల్, మున్సిపల్ కమిషనర్ సుదర్శన్,సీఐలు పి వెంకట్ రెడ్డి, బీషన్న, మున్సిపల్,విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖల అధికారులు సిబ్బంది, నక్క వెంకటేశ్వర్లు, నీల రవి కుమార్,వస్కుల సుధాకర్, మహమ్మద్ నజీర్ అహ్మద్,మహమ్మద్ యూనుస్,ఇలియాస్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

## ○ ఎస్ఐ బి. ప్రవీణ్ కుమార్



**మునగాల, ఆగష్టు 21 (జనంసాక్షి):** ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని మునగాల ఎస్ ఐ.ప్రవీణ్ కుమార్ తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమ నిబంధనలు గురించి ఎస్ఐ. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదేనని, ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, నిర్దేశించిన సమయానికి నిమర్జనం పూర్తి చేయాలని, గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలని, గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలని, రాత్రి 10 గంటల వరకు మాత్రమే మైకు స్పీకర్లను వినియోగించాలని తెలిపారు. డిజేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని, గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో ఉంచుకొని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలని, గణేష్ మండ పాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించి నప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమత స్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధమని, పోలీసు తనిఖీలకు గణేష్ మండప నిర్వాహకులు సహకరించా లని, పాయింట్ బుక్ ఏర్పాటు చేసుకోవాలని, మండపాల వద్ద ఏదైనా అనుమానా స్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.



# డివైడర్‌ను ఢీ కొని ఇద్దరి మృతి

**చింతపల్లి,ఆగష్టు 21(జనంసాక్షి)**

హైదరాబాదు- నాగార్జునసాగర్ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గొడకొండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని వీటీ నగర్ గ్రామానికి చెందిన కొడిదూటి నరసింహ (23), తల్లోజుసందీప్ చారి (22) చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గోడుకొండ్ల గ్రామం శివారులోని రాజేశ్వరి మెడికల్ షాప్ సమీపంలోని హైవే పై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.మోటార్ సైకిల్‌ను అతివేగంగా మరియు అజాగ్రత్తగా నడుపుతూ, రాజేశ్వరి మెడికల్ షాప్ సమీపంలోని హైవే డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తల్లోజు సందీప్ మరియు వెనుక కూర్చున్న కోడిదూటి నరసింహారావు ఇద్దరూ తలకు తీవ్ర గాయాలు పొందగా, అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటనపై చింతపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.



# అట్టహాసంగా ఇళ్ల పట్టాల పంపిణీ

**ఆత్మకూర్ ఎస్ (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఇల్లు లేని ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరు చేసిన ఇండ్ల పట్టా లను ఇటీవల అధికారికంగా పంపిణీ చేసినప్పటికీ గ్రామాల్లో గురువారం పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారు లకు పట్టాలను అందజేశారు. దాదాపు మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈపంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**గణేష్ మండపాల వివరాలు తప్పనిసరిగా**

# ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

**వేములపల్లి ఎస్ఐ వెంకటేశ్వర్లు**



**వేములపల్లి ఆగస్టు 21 (జనంసాక్షి):** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల పరిధిలో గణేష్ ఉత్సవాల నిర్వహించే నిర్వాహ కులు పోలీస్ పోర్టల్ https://policeportal.tspolice.gov.in లో తమ పూర్తి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని వేములపల్లి ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాల ఏర్పాటుకు నిర్వా హకులు ముందస్తు సమాచారం అం దించినట్లయితే మానిటరింగ్ చేసేం దుకు సులభమవుతుందని ఆయన కోరారు. గణేశ్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి వదంతులను నమ్మవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచిం చారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో శాంతిభద్రతలకు విగాథం కలక్కుండా జరుపుకోవాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.

# బీసీ రిజర్వేషన్ల పెంపునకు 25న సత్యాగ్రహ దీక్ష

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగా



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నట్టు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోనుగోటి రంగా తెలిపారు.జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశపరిచి, బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యామ్నాయ నిర్ణయం తీసుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగించి బీసీ రిజర్వేషన్లను పెంపునకు జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు.రాజకీయ పార్టీలు సిద్ధాంతపరమైన విభేదాలతో వాస్తవాలు మాట్లాడకుండా రాజకీయ ఘర్షణ వైఖరితో విమర్శిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఇది సరికాదన్నారు.రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన రెండు బీసీ బిల్లులు గవర్నర్ ఆమోదించడం కానీ, తిరస్కరించడం కానీ చేయలేదన్నారు.42 శాతం బిసి రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్ని కలు నిర్వహించని పక్షంలో మరో ఉద్యమం తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోలోజు మహేష్ చారి, కోదాడ నియోజకవర్గ బీసీ యువజన సంఘం అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్,జిల్లా నాయకులు వీరయ్య, మహేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని శంకర్ విలాస్ సెంటర్ సమీపంలో జాటోత్ సురేష్, జాటోత్ జితేందర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జెఎస్ బ్రదర్స్ మెన్స్ అండ్ కిడ్స్ వేర్ ను వారు ప్రారంభించి మాట్లాడారు.సూర్యాపేట పట్టణం జిల్లా కేంద్రంగా మారిన తర్వాత మరింతగా అభివృద్ధి చెందుతూ వర్తక, వాణిజ్య వ్యాపారాలకు నిలయంగా మారిందన్నారు.నేటి యువత అభిరుచికి తగ్గట్టుగా లేటెస్ట్ ఫ్యాషన్ తో కూడిన సేవలను అందించాలని సూచించారు. వివిధ ప్రచార మాధ్యమాలను ఉపయోగించుకొని పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాలకు కూడా చేరువ కావాలన్నారు. వినియోగదారులకు నాణ్యమైన దుస్తులను అందించి వ్యాపారంలో మరింతగా రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండీ అంజద్ అలీ,నాయకులు చింతమల్ల రమేష్,తంగెళ్ల కరుణాకర్ రెడ్డి,వీరన్న నాయక్, ఎలిమినేటి అభినయ్, రావుల రాంబాబు,పందిరి మల్లేష్, కస్పరాజు రమేష్, సాయి నేత, చింత వెంకన్న,జాటోత్ రెడ్యా నాయక్, ఇందిరా, రమేష్, సాయి, బాలు, ప్రేమ్ కుమార్, సతీష్, రఫీ,షారుక్, రాజు, చంటి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ రాజధానిలో మొదలై రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తూ ఖమ్మం నగరానికి చేరిన మార్వాడి గో బ్యాక్ ఉద్యమం




**ఖమ్మం , ఆగష్టు 21 (జనం సాక్షి):** హైదరాబాద్ రాజధానిలో మొదలై రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తూ ఖమ్మం నగరానికి చేరిన మార్వాడి గో బ్యాక్ ఉద్యమం బిజెపి నాయకుల అనుచిత వ్యాఖ్యలతో మార్వాడి ఉద్యమంపై తెలంగాణ ప్రజలు అన్ని సామాజిక వర్గాల ప్రజలు క్షుణ్ణంగా పరిశీలిస్తుండడంతో మార్వాడి గో బ్యాక్ ఉద్యమానికి పెద్ద ఎత్తున రాష్ట్రంలో స్పందన లభిస్తుంది. మార్వాడీలకు మద్దతు తెలుపుతున్న ఈ బిజెపి నాయకులు ఖమ్మం నగర కేంద్రంలో మా జీవితాలను కోల్పోతున్న మొబైల్ షాప్ అసోసియేషన్ దీనస్థితి గురించి ఎందుకు మాట్లాడలేకపోతున్నారు అని . మార్వాడీలు ఇస్తున్న చందాలతో తెలంగాణ ప్రాంత ప్రజల హరిగోస బిజెపి పార్టీకి కనిపించదా అని సాటి వ్యాపారస్తుడు తన అభిప్రాయం వ్యక్తం చేస్తూ తెలంగాణ అన్ని వర్గాల ప్రజలు ఏకమైతేనే మార్వాడి గో బ్యాక్ ఉద్యమం మరింత విస్తృతం అవుతుంది.ఇప్పటికే అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో పాల్గొంటూ 33 జిల్లాల్లో మెజార్టీ జిల్లాలలో ఇప్పటికే ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యమంలో పాల్గొంటున్నారు. ఖమ్మం నడిబొడ్డున మార్వాడి గో బ్యాక్ ఉద్యమంలో తనదైన స్థాయిలో నిరసన తెలుపుతున్న సెల్ పాయింట్ నిర్వాహకుడు. మార్వాడీలు ఖమ్మం నగరానికి చేరిన తర్వాత పెద్ద ఎత్తున సెల్ పాయింట్ నడుపుకుంటున్న ఖమ్మం నగరవాసుల జీవితాలు చిన్న భిన్నం అయిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. త్వరలోనే ఖమ్మం నగరంలో హైదరాబాదు స్థాయిలో మార్వాడి దురాగతలపై పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించేందుకు ప్రణాళికలు చేసుకుంటున్నట్లు తెలుపుతూ, మార్వాడి గో బ్యాక్ ఉద్యమానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బిజెపి అనుచిత వ్యాఖ్యలపై ప్రజలు జాగ్రత్తగా పరిశీలించాలని, మార్వాడీలు తెలంగాణ రాష్ట్రంలో అన్ని వ్యాపారాలతో విస్తరించడానికి ప్రధాన కారణం బిజెపి పార్టీని, వందల లక్షల కోట్లు చందాల రూపంలో తింటున్న బిజెపి పార్టీ నాయకులు మార్వాడీల పక్షాన నిలబడ్డ తీరుని తెలంగాణ మేధావులు ప్రతి గ్రామస్థాయికి తీసుకుని వెళ్లాల్సిన అవసరం ఉందని, హైదరాబాద్ స్థాయిలో మార్వాడి ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న తెలంగాణ ప్రయోజకులు అన్ని జిల్లాలలో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని తన విజ్ఞప్తిని తెలిపారు.

## రేపటినుండి పనుల జాతర గ్రామసభలు

### ఎంపీఓ వెంకటేశ్వరరావు



**పినపాక, ఆగస్టు 21(జనం సాక్షి):** రేపటినుండి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పనుల జాతర గ్రామ సభలు పినపాక మండలంలో 23 గ్రామపంచాయతీలలో నిర్వహిస్తున్నట్లుగా పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు. గురువారం ఆయన పినపాక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద మాట్లాడారు. ఎంపీడీవో సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సెక్రెటరీలకు ఈ గ్రామసభలపై అవగాహన ఏర్పాటు చేశామని తెలియజేశారు. గ్రామపంచాయతీలలో జరిగిన అభివృద్ధి పనులు, ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలపై అభివృద్ధి పనులపై గ్రామసభలో సెక్రటరీలు వివరిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. రేపు సీతారాంపురంలో నిర్వహించే గ్రామ సభకు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరవుతారని తెలిపారు. సీతారాంపురం గ్రామం లో నూతన అంగనవాడి భవనానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఈ గ్రామ సభలకు గ్రామ ప్రజలు హాజరుకావాలని కోరారు.



## నూతనంగా ఎన్నికైన జాగృతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సింగానబోయిన మల్లేష్ యాదవ్ కు సన్మానం

**భువనగిరి,ఆగస్టు 21( జనం సాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా యాదవ విద్యావంతుల వేదిక గౌరవ అధ్యక్షులు సింగన బోయిన మల్లేష్ యాదవ్ నూతనంగా జాగృతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా ఎన్నికైన సందర్భంగా యాదవ సంఘం జిల్లా నాయకులు శెట్టి బాలయ్య యాదవ్ , యాదవ్ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్, గౌరవ సలహాదారు తోటకూర యాదయ్య యాదవ్, జీనియస్ స్కూల్ ప్రిన్సిపల్ సూర్యనారాయణ రెడ్డి,భాస్కర్ యాదవ్ , వల్లాల రాజు యాదవ్, నూతనంగా ఎన్నికైన ప్రిన్సిపల్ ని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొత్తపెల్లి ఆనంద్ యాదవ్ మాట్లాడుతూ పట్టణంలో దాదాపుగా 25 సంవత్సరాలుగా విద్యారంగంలో రాణిస్తూ అనేకమంది విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు వాళ్ల అభ్యున్నతికి బాటలు వేసిన విద్యావేత్త సింగన బోయిన మల్లేష్ యాదవ్ ని అభినందిస్తూ మున్ముందు మరిన్ని పదవులు అధిరోహించాలని తెలియజేయడం జరిగింది..

## నూతన ఎస్సై బండి మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

### టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా, అట్లూరి హరిబాబు

హుజూర్ నగర్, ఆగస్టు 21 (జనంసాక్షి): హుజూర్ నగర్ కు నూతనంగా ఎస్ హెచ్ ఓ (ఎస్సైగా) నియామకమై బాధ్యతలు స్వీకరించిన బండి మోహన్ యాదవ్ ను గురువారం పట్టణ పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బొకే, శాలువాతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల మల్లయ్య, గల్లా వెంకటేశ్వర్లు, సమ్మెట సుబ్బరాజు, చెన్నం శ్రీనివాస్, కోల మట్టయ్య, ముషం సత్యనారాయణ, పి.రామ్మూర్తి, బొడ్డు గోవిందరావు, చింత్రియాల నాగయ్య, మీసాల శరత్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ డిసి, కేవైఆర్టి ఆధ్వర్యంలోపత్తి రైతులకు గులాబీ రంగు పురుగుపై అవగాహన కార్యక్రమం



**చింతకాని , ఆగష్టు 21(జనంసాక్షి)** చింతకాని మండల కేంద్రం లో ఎల్ డి ,సి కేవైఆర్టి ఆధ్వర్యంలో పత్తి రైతులకు గులాబీ రంగు పురుగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర , ఎల్ డి సి ప్రతినిధి మధుసూదన్ రావు, కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ టీ. పావని పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎస్. విజయ చంద్ర మాట్లాడుతూ ఈ సమయంలో గులాబీ రంగు పురుగు వచ్చే అవకాశం ఉందని రైతుల విత్తిన 45 రోజుల నుండి గులాబీ రంగు పురుగు ఉనికిని గమనించాలని అనంతరం లింగాకర్షణ బుట్టలు అమర్చి వరుసగా మూడు రోజులు బుట్టలతో ఎనిమిది తల్లి రెక్క పురుగులు పడటం గమనించిన వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని , గడ్డి పూలు ఎప్పటికప్పుడు ఏరి నాశనం చేయాలి మందులు ఉదయం పూట పదిగంటలోపు ఏడు గంటల లోపు పిచికారి చేయాలని విజయ చంద్ర అన్నారు. ఎల్ డి సి కంపెనీ ప్రతినిధి మధుసూదన్ రావు మాట్లాడుతూ పత్తి నాణ్యతను పెంచుకోవడానికి గులాబీ రంగు పురుగు నివారణకు లింగాకర్షణ బుట్టలు పంపిణీ చేస్తున్నామని అయన తెలిపారు. కేవికే ఇంచార్జి కోఆర్డినేటర్ టీ. పావని మాట్లాడుతూ ప్రతి పంట జనవరి తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ చేనులో ఉంచకూడదు అని పంటకు నీరు ఎరువులు పెట్టి పంట కాలాన్ని పొడిగించకూడదని పత్తిలో నాణ్యతను పెంచుకోవడానికి ఈ లింగాకర్షణ బుట్టలు విరివిగా రైతులు వాడాలని వారు పేర్కొన్నారు అనంతరం కారుణ్య సంస్థ ప్రతినిధి మధుసూదన్ రావు మాట్లాడుతూ మరిన్ని కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల వ్యవసాయ అధికారిణి సోములపల్లి మానస, ఏఓలు రైతులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి అండర్ - 14 క్రికెట్ పోటీలకు ఎంపిక



**మునగాల, ఆగష్టు 21 (జనంసాక్షి):** మండల పరిధిలోని ఆకుపాముల గ్రామానికి చెందిన పోలంపల్లి వసంత్ గౌడ్ అండర్ - 14 జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారని కోదాడ క్రికెట్ అకాడమీ కోచ్ షేక్ సిద్దిక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరులో జరిగిన అండర్ 14 హైదరాబాద్ రీజియన్ నవోదయ విద్యా సమితి క్రికెట్ సెలక్షన్ లో పోలంపల్లి వసంత్ గౌడ్ అద్భుతమైన ఆట కనపరచి సెలెక్ట్ అయ్యారు. ఈ క్రికెట్ సెలక్షన్లలో కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులు పోటీ పడగా పోలంపల్లి వసంత్ గౌడ్ అద్భుతమైన ఆట ప్రదర్శించి 15 రోజుల జాతీయస్థాయి రీజినల్ క్రికెట్ శిబిరానికి ఎంపికయ్యారని తెలిపారు. హర్యానా రాష్ట్రంలో త్వరలో జరిగే నవోదయ క్రీడా సమితి జాతీయ క్రీడా పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని, వసంత్ గౌడ్ తల్లిదండ్రులైన సురేష్ గౌడ్ సుజాతల ప్రోత్సాహం, నల్గొండ ఎస్వీఎస్ పాఠశాల సహకారం ద్వారా జాతీయస్థాయిలో ఎంపిక కావడానికి కారణమని కోచ్ షేక్ సిద్దిక్ అన్నారు. వసంత్ గౌడ్ ప్రస్తుతం నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం చిలకుర్తి గ్రామంలోని నవోదయ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నాడు. భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆటను కనపరిచి రాష్ట్రానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని పోలంపల్లి వసంత్ గౌడ్ ను బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ అభినందించారు.

## గణేష్ మండపాలకు ముందస్తు పోలీస్ శాఖ

# అనుమతి తప్పనిసరి

### సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగుల్ మీరా



**చింతకాని , ఆగష్టు21(జనం సాక్షి)** చింతకానిమండల పరిధిలో గ్రామాల్లో గణేష్ మండపాలను ఏర్పాటు చేయాలనుకునే ప్రతి ఒక్కరూ ముందుగా పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా పొందాలని గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ https://policeportal.tspolice.gov.in నందు ధరఖాస్తు చేసుకోవాలని ఎస్.ఐ నాగుల్ మీరా స్పష్టం చేశారు.మండపం ఏర్పాటు చేసే స్థలదాత అంగీకార పత్రం,విద్యుత్ శాఖ అనుమతి పత్రాలు తప్పనిసరిగా పోలీస్ శాఖకు సమర్పించాలన్నారు. వినాయక మండపాల వద్ద డిజె సౌండ్ కు అనుమతి లేదని,ప్రజలంతా నియమ నిబంధనలను గౌరవిస్తూ పోలీస్ శాఖను సంప్రదించి మాత్రమే మండపాలు ఏర్పాటు చేయాలని ఎస్. ఐ నాగుల్ మీరా కోరారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పుచ్చకాయలగూడెంలో ఘనంగా బోనాల వేడుక



**మాద్గులపల్లి, ఆగస్టు 21 (జనంసాక్షి) :** తెలంగాణ సాంస్కృతి సంప్రదాయలకు ప్రతీక అయిన బోనాల పండుగ ను గురువారం మాద్గులపల్లి మండలం సిత్యాతండ గ్రామ పంచాయతీ పరిధిలోని పుచ్చకాయలగూడెం లో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగను పురస్కరించుకొని మహిళలు బోనాలను ఎత్తుకొని డబ్బు చప్పుల నడుమ ఊరేగింపుగాతరలివచ్చి ముత్యాలమ్మ కు సామూహిక బోనాలను సమర్పించారు. ప్రతి ఏడాది బోనాలపండుగను నిర్వహించి గ్రామ దేవతకు నైవేద్యాలుసమర్పించి సకాలంలో సమృద్ధిగావర్షాలుకురిసి,పాడిపంటలు సుభిక్షంగా ఉండి గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండేలా దీవించాలని గ్రామదేవతను మొక్కుకొని ముక్కులు తీర్చుకు న్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ప్రాజెక్ట్ నిర్మించకుండా
# వైరా నదికి నీళ్లు ఎలా వస్తాయి



- ప్రజలకు ఏ కష్టం వచ్చినా కమ్యూనిస్టులే కనపడతారు
- కాంగ్రెస్ అనుయాయులకే ఇందిరమ్మ ఇల్లు.
- అధికారంలో ఉన్న కాంగ్రెస్ పై పోరాటాలు నిర్వహించాలి
- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు

**మధిర, ఆగస్టు 21 జనంసాక్షి:** మధిర,ఎర్రుపాలెం మండలాలకు సాగర్ జలాలు విడుదల చేసి చివరి భూముల వరకు నీళ్లు పారే విధంగా మూడవ జోన్ నుండి రెండవ జోన్ కు మార్చి వైరా నది నుండి గోదావరి నీటిని విడుదల చేయించి రెండు మండలాల బీడు భూములను సస్యశ్యామలం చేస్తానని చెబుతున్న భట్టి విక్రమార్క సీతారాం ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధులు విడుదల చేయకుండా ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండా వైరా నదికి నీళ్లు ఎక్కడినుండి వస్తాయో చెప్పాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రశ్నించారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని భీమవరం గ్రామంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి నల్లమోతుల హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించగా సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పోతినేని మాట్లాడుతూ అమెరికా దేశంలో ఎన్నికలు జరిగితే మన దేశ ప్రధాని మోడీ ట్రంప్ గెలుపు కోసం ప్రచారం చేశారని భారతీయులందరూ ట్రంప్ కు ఓట్లు వేసి అమెరికా అధ్యక్షుడుగా గెలిపిస్తే భారత్ ఎగుమతి చేసే వస్తువుల పైన పన్నులు వేస్తానని హెచ్చరిస్తున్నాడని ట్రంపు నా స్నేహితుడు అని చెబుతున్న మోడీ ఏం చేస్తున్నావని ప్రశ్నించారు. ట్రంప్ వేసే పన్నుల భారం వలన భారత ప్రజలతో పాటు రైతులు నష్టపోతున్నారని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. గత సంవత్సరం క్వింటాల మిర్చి 24 వేల రూపాయలు ఉంటే ఈనాడు 12 వేల రూపాయలకు కొనే దిక్కు లేకుండా పోయిందని ప్రతి వస్తువుల రేట్లు పెరుగుతుంటే రైతు పండించే పంటలకు మాత్రం రేట్లు పెరగవా అని ప్రశ్నించారు. కోళ్ళు, పాడి పరిశ్రమలు, వ్యవసాయ తదితర రంగాలన్నీ దివాలా తీస్తున్నాయని అన్నారు. రష్యా దేశం వద్ద ఆయిల్ కొనవద్దని కొంటె పన్నులు వేస్తానని బెదిరిస్తున్న ట్రంపు మాత్రం వారి దేశానికి కావలసిన ఫెర్టిలైజర్స్ తదితర వస్తువులు కొనవచ్చు అని అన్నారు.రష్యా వద్ద మనం 30% ఆయిల్ కొనుగోలు చేస్తే అమెరికా మాత్రం 45% కొనుగోలు చేస్తుందని తెలిపారు. చైనా దేశాన్ని పన్నులు వేస్తానని బెదిరిస్తే వేసుకో నీ ఇష్టం అని ఆ దేశ ప్రధాని అనడంతో దెబ్బకు దిగి వచ్చాడని తెలిపారు. ట్రంపు బెదిరిస్తే మోడీ వణుకుతున్నాడని నోటి నుండి మాటలు పే గలటంలేదని విమర్శించారు. ప్రజలకు కష్టం వస్తే కనిపించేది కమ్యూనిస్టులే అని ఎక్కడ కష్టం ఉన్న అక్కడ కమ్యూనిస్టులు తప్పక ఉంటారని ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అండగా ఉంటారని తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడు డబ్బులు పని చేయవని ఎవరు సహాయం చేస్తారో వారిని గుర్తుంచుకుంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బలపడాలని చూస్తుందని దానిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అంటూ ప్రచారం చేసిన భట్టి విక్రమార్క ప్రజలకు సంతకం పెట్టి 6 గ్యారంటీల కార్డు ఇచ్చి భద్రపరచుకోమన్నారని ఇప్పుడు ఆ కార్డును ఏం చేసుకోవాలో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. మహిళలకు గృహలక్ష్మి పథకం ద్వారా 2,500 వందల రూపాయలు ఇస్తానని రెండు సంవత్సరాలకు 60,000 వేల రూపాయలు రావాలని అవి ఇవ్వకుండా 60 రూపాయల ఫ్రీ బస్ టికెట్ ఇచ్చి మహిళలను మోసం చేస్తున్నారని అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెబుతున్నారని ఈ రెండు సంవత్సరాలలో ఎంతమంది మహిళలను కోటీశ్వరులను చేశారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ భరోసా క్రింద ఉపాధి హామీ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తానని చెప్పి మహానుభావురాలు ఇందిరాగాంధీ పేరు పెట్టి ఆమె పేరు చెడగొడుతూ మహిళలను దగా చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజా పాలన పేరుతో గ్రామాలలో సభలు ఏర్పాటు చేసి ప్రజల నుండి దరఖాస్తులు సేకరించారని ఇల్లు లేని నిరుపేదల దరఖాస్తులు ఏమయ్యాయని ఇందిరమ్మ కమిటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ తమ అనుయాయులకు మాత్రమే ఇళ్లను మంజూరు చేశారని ఇది మీ సొమ్మ ప్రజా సొమ్మని విమర్శించారు.టిఆర్ఎస్ పార్టీ ఇటువంటి తప్పుడు పద్ధతులు అవలంబించి మట్టి కొట్టుకుపోయిందని మీ పద్ధతులు మార్చుకోకపోతే అంతే గతి పడుతుందని హెచ్చరించారు. మహానుభావుడు స్వర్గీయ కామ్రేడ్ బోడేపూడి వెంకటేశ్వరరావు గతంలో సిపిఎం పార్టీ కార్యకర్తలకే ఇల్లు కేటాయించారా అని అడిగారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ కొండెక్కిందని గతంలో రైతు భరోసా అందరికీ వేయలేదని స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మొన్న రైతులందరికీ రైతు భరోసా వేశారని ఇది రైతులందరికీ అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ అభివృద్ధిపై కాకుండా కమిషన్ల కొరకు పనులు చేస్తున్నారని విమర్శించారు. రైతులకు యూరియా దొరకక చెప్పులు సీరియల్లో పెట్టుకుంటున్నారని అన్నారు. ప్రజా ఉద్యమానికి ఊపిరి లూదిన వీర యోధులను స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలోని అన్ని పదవులకు పోటీ చేయాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. లిమధిర నియోజకవర్గ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావులి మాట్లాడుతూ మండలంలో ఎవరు ఏ పార్టీలో ఉన్నారో తెలియదని సిపిఎం పార్టీ నాయకులు మాత్రమే పార్టీ ఆశయాలకు కట్టుబడి నికరంగా నిలబడ్డారని అన్నారు. ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ మాత్రమే పోరాటాలు నిర్వహిస్తుందని టిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో అడ్రస్ లేకుండా పోయిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సిపిఎం పార్టీ వాళ్ళ పోరాటాలు చేయకుంటే ప్రజా సమస్యలు పరిష్కారం కావని అన్నారని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని గ్రామ పంచాయతీలలో పోటీ చేయాలని కార్యకర్తలు గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు కోసం ప్రజలు పోరాటాలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా లిసిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరయ్యలి మాట్లాడుతూ అక్రమ గ్రావెల్ తోలకా లపై తహసిల్దార్ కు అర్జిల ద్వారా సమాచారం కోసం దరఖాస్తు చేశామని అన్నారు. అడ్డు అదుపు లేకుండా గ్రావెల్ తో లకాలను అదుపు చేయాలని అట్టి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు, గొల్లపూడి కోటేశ్వరరావు, సగుర్తి సంజీవరావు, షేక్ లాల, దూదిగం బసవయ్య, మేడగాని తిరుపతిరావు, షేక్ నాగులమీర, నాగులవంచ వెంకట్రామయ్య, మందడపు ప్రభాకర్, రావు రాములు, చిత్తారు కిషోర్, కూడెల్లి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# గో బ్యాక్ మార్వాడి

## నేడు దేవరకొండ వ్యాపార జేఏసీ ఆధ్వర్యంలో బంద్

**దేవరకొండ, ఆగస్టు 21(జనం సాక్షి)** తెలంగాణ జేఏసీ పిలుపు మేరకు మార్వాడి హటావో.. తెలంగాణ బచావో కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం స్వచ్ఛందంగా బందుకు పిలుపు నిచ్చారని దేవరకొండ వ్యాపార అసోసియేషన్ సభ్యులు తెలిపారు. కావున దేవరకొండ మండలం లోని వ్యాపార సముదాయం అయినటువంటి కిరాణా అసోసియేషన్, ఎలక్ట్రికల్, హర్డ్వేర్ అసోసియేషన్, వస్త్రా దుకాణాలు, స్టీల్, సిమెంట్ అసోసియేషన్, మొబైల్ అసోసియేషన్, టెంట్హౌజ్, డెకరేషన్ అసోసియేషన్, ఫర్టిలైజర్, స్వర్ణకారులు, చెప్పుల దుకాణాలు, హెయిర్ సెలూన్స్, రెడీమేడ్ దుకాణాలు, ఫ్యాన్సీ స్టోర్స్, స్వీట్ హౌస్, చేతివృత్తుల వ్యాపారస్తులు అందరూ కలిసి ఒకతాటిగా రేపటిబంధుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సూచించారు. వ్యాపారస్తులవారి ఆధ్వర్యంలో పట్టణంలోని కోదండ రామాలయం నుండి ఉదయం 9 గంటలకు భారీ ర్యాలీ నిర్వహిస్తామని,ఈ ర్యాలీ లో తమవంతు బాధ్యతగా పాల్గొని గో బ్యాక్ మార్వాడి ఉధృతం చేస్తూ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయలని కోరారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నారని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కస్పరాజు రమేష్ సమక్షంలో గంధమల్ల వసంత ,పోలేపాక సతీష్ తో పాటు పలువురు వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు.పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీకి అండగా ఉన్న నాయకులు, కార్యకర్తలను మరిచిపోమని,వారికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు.పార్టీలోకి వస్తున్న నాయకులు ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ కోసం పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్,నాయకులు ధరావత్ వీరన్న నాయక్, చింతమల్ల రమేష్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, పందిరి మల్లేష్, చింత వెంకన్న, సాయి నేత, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోచంపల్లి లో 69వ పాఠశాల క్రీడల సమన్వయ సమావేశం

**భూదాన్ పోచంపల్లి, ఆగష్టు 21(జనంసాక్షి):** మండలంలో 69వ పాఠశాల క్రీడల సమన్వయ సమావేశం గురువారం పోచంపల్లి పట్టణ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి మండల విద్యాధికారి పి. ప్రభాకర్ అధ్యక్షతవహించగా, మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని, రాబోయే పాఠశాల క్రీడల విజయవంతమైన నిర్వహణపై సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఎంఈఓ పి.ప్రభాకర్ మాట్లాడుతూ.. పాఠశాల స్థాయి క్రీడల ద్వారా విద్యార్థుల్లో శారీరక, మానసిక అభివృద్ధి కలగడంతో పాటు క్రమశిక్షణ, పోటీతత్వం పెరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమం లో వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్. వెంకట్ రామిరెడ్డి,బి. శ్రీనివాసులు,టీ. ఉపేందర్, బి. సత్యవతి, ఎండి ఇమ్రాన్,బి.కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా వ్యతిరేక విధానాలపై కళారూపాలే పోరాట ఆయుధాలుగా మలుచుకోవాలి

## ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు వేముల ఆనంద్




**రామన్నపేట, ఆగస్టు 21 (జనంసాక్షి):** పాలకులు ప్రజావ్యతిరేక విధానాలపై కళారూపాలను పోరాట ఆయుధంగా మలచుకొని ప్రజానాట్యమండలి కళాకారులు ముందుకు పోవాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు వేముల ఆనంద్ పిలుపునిచ్చారు. రామన్నపేటలో ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలు రెండవ రోజు స్థానిక ఎం ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రతినిధి మహాసభలో ఆయన మాట్లాడుతూ నాటి స్వాతంత్ర ఉద్యమ కాలం నుండి నేటి ప్రజా ఉద్యమాల వరకు ప్రజానాట్యమండలి ముఖ్యమైన పాత్ర అని అన్నారు. కల కల కోసం కాదు కాసుల కోసం కాదు ప్రగతి కోసం ప్రజల కోసం అంటూ ముందుకు పోతూ ప్రభుత్వాలు అవలంబించే స్వార్థ బుద్ధి విధానాలపై అనునిత్యం పోరాడుతూ కళారూపాల ద్వారా ముందుకు పోతుందన్నారు. సమాజంలో జరుగుతున్న అంతరాలు అసమానతులపై మూఢత్వపు జాఢ్యాలపై, అనేక అంశాలపై స్పందిస్తూ ప్రజల్ని చైతన్యం చేస్తుంది. ప్రజానాట్యమండలి గ్రామాల్లో కలనే జీవన వృత్తిగా చేసుకొని జీవిస్తున్న వృత్తి కళాకారుల రక్షణ కోసం ప్రభుత్వాల చొరవ తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. జానపద వృత్తి కళాకారులకు పెన్షన్, గుర్తింపు కార్డులు అందించి ఆరోగ్య భద్రత కల్పించాలని, కళాకారుల సంక్షేమం కోసం బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మహాసభలో జానపద భృతి కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా వ్యాప్తంగా దశల వారి ఆందోళన కార్యక్రమం నిర్వహించాలని ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవారి గోవర్ధన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కుమ్మరి శంకర్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంటెపాక శివకుమార్, ఈర్లపల్లి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పోస్ట్ మాన్ జానకిరామ్ మృతి



**టేకులపల్లి, ఆగస్టు 21(జనంసాక్షి):** రోడ్డు ప్రమాదంలో పోస్ట్ మాన్ గా విధులు నిర్వహిస్తున్న గుమ్మడి జానకిరామ్(57) బైక్ నుండి కిందపడి తలకు బలమైన గాయం కావడంతో హైదరాబాద్ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందిన సంఘటన టేకులపల్లి మండలంలో చోటు చేసుకుంది. ముత్యాలంపాడు మాలపల్లి గ్రామానికి చెందిన గుమ్మడి జానకిరామ్ పోస్ట్మాన్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం విధులు నిర్వహించుకుని తన మోటార్ సైకిల్ పై సాయంత్రం ఇంటికి వెళ్తున్న క్రమంలో గుంతలు తప్పించబోయి అదుపుతప్పి కొత్త తండా గ్రామ సమీపంలో ప్రమాదానికి గురై తలకు బలమైన గాయంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. గ్రామస్తులు,కుటుంబ సభ్యులు వెంటనే మెరుగైన వైద్యం కోసం హుటా హుటిన హైదరాబాద్ కి అంబులెన్స్ లో తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలో మృతి చెందాడు. టేకులపల్లి పోలీసులు కేసు నమోదు చేసి ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించారు. ఎన్నో సంవత్సరాలుగా పోస్ట్ మాన్ గా విధులను నిర్వహిస్తూ మండల ప్రజలకు సుపరిచితుడు. ఆయన మరణ వార్త ప్రతి ఒక్కరిని కలిసి వేసింది.

# 30 రోజుల కస్టడీ బిల్లు.. ప్రతిపక్షాలపై బీజేపీ కుట్ర

○ కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణులకు నిదర్శనం ○ అవినీతి వ్యతిరేకం కాదు.. విపక్షాలను అణచివేసే చర్య ○ చట్టపరమైన విధానాలను తప్పించుకునేందుకు ఎత్తుగడలు ○ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే కుట్రలను తిప్పికొట్టాలి.. ○ కామ్రేడ్ దొంగల కోటయ్య సంస్కరణ సభలో సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం

**ఖమ్మం, (జనం సాక్షి):** ప్రజలందరికీ దేశానికి ఉపయోగపడే చట్టాలు చేయాల్సిన పార్లమెంట్.. చట్టపరమైన విధానాలను తప్పించుకునే దిశగా బిల్లులు తీసుకొస్తోందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం వ్యాఖ్యానించారు. అవినీతి వంటి తీవ్రమైన నేరారోపణలతో 30 రోజుల పాటు కస్టడీలో ఉంటే ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రినైనా పదవిలో నుంచి తీసివేసే బిల్లును కేంద్రం పార్లమెంట్ లో బుధవారం ప్రవేశపెట్టిందన్నారు. నేరం రుజువై ఐదేళ్ల పాటు శిక్షపడే అవకాశం ఉండే సెక్షన్లు ఉన్న కేసులో నిందితులు ఎవరైనా 30 రోజుల పాటు బెయిల్ లేకుండా జైలులో ఉంటే పదవి నుంచి తొలగించవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణులకు ఈ బిల్లు ఓ నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను కూలదోయటమే లక్ష్యంగా ఈ బిల్లును కేంద్రం తీసుకొచ్చిందని ఖండించారు. పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ అధ్యక్షతన స్థానిక టేకులపల్లి గోశాల సమీపంలో గురువారం ఏర్పాటు చేసిన దొంగల కోటయ్య సంస్కరణ సభలో తమ్మినేని ప్రసంగించారు. అవినీతి, మర్డర్లు, రేపు చేసినవారు ఎవరైనా శిక్ష పడే గొప్ప చట్టంగా సామాన్య జనం భావించే ఈ చట్టం... వాస్తవానికి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్య అని వివరించారు.

**ప్రతిపక్షాలను అణచివేసే చర్య**

ప్రతిపక్షాలను అణచివేసే చర్యల్లో భాగమే 130 రోజుల కస్టడీ బిల్లు అని తమ్మినేని తెలిపారు. బీజేపేతర పార్టీలు ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా అక్కడి ప్రభుత్వాలపై కక్షపూరితంగా వ్యవహరించేందుకు ఈ బిల్లు ఓ ఆస్త్రంలాంటిదన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే క్రమంలోనూ నాయకులపై సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చు అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలన్నింటినీ తన చెప్పుచేతల్లో పెట్టుకున్న బీజేపీ కోర్టుల్లోనూ తనకు అనుకూల తీర్పులు ఇప్పించుకుంటున్న విషయాన్ని ప్రస్తావించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్యే ఈ బిల్లు అన్నారు. చట్టబద్ధంగా ఎన్నికైన వ్యక్తులను ఇంకోదారి లేక తొండిచేసి ఊడబీకేందుకే బీజేపీ ఈ కుట్ర చేస్తోందన్నారు. బీహార్లో 65 లక్షల ఓట్లను తీసివేశారని, దీనిలో ముస్లిం, క్రిస్టియన్, ప్రతిపక్ష పార్టీల ఓట్లే ఉన్నాయని తెలిపారు. ఒక్కో నియోజకవర్గంలో 35వేల ఓట్లు తీసివేస్తే ప్రతిపక్ష ఎమ్మెల్యేలు గెలిచేదెట్లా అని ప్రశ్నించారు. ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన తేజస్వీయాదవ్ ఓటే ఓటర్ లిస్టులో లేకపోవడం గమనార్హం అని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ సైతం బీజేపీ ఏజెంట్ మారిపోయి రాహుల్ గాంధీని అఫిడవిట్ ఇవ్వాల్సిందిగా కోరుతోందన్నారు. ఓ పార్టీలో గెలిచి ఇండో పార్టీలోకి మారిన ఎమ్మెల్యేలుంటే స్పీకర్ నోటీసుకు పోయినాశాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయకుండా మంత్రి పదవులు సైతం ఇస్తున్నారని తెలిపారు. క్రిమినల్ నేరాలను విచారించే సీబీఐ, ఆర్థిక నేరాలను విచారించే ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)లను సైతం బీజేపీ చెప్పుచేతల్లో ఉంచుకుండన్నారు. మాయావతి, లబ్లూప్రసాద్యడవను ఆరెస్టు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతిపక్షాలను లోబర్చుకొని బీజేపీ కాళ్లమీద పడవేసుకునేందుకు ఈ బిల్లు దోహదపడుతుందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మురికున్న నేతలు బీజేపీలో చేరగానే నిర్మాతో శు ద్ధి చేసినట్టుగా ఆ పార్టీ తీరు ఉండన్నారు. ఎన్నిచేసినా ప్రతిపక్షపార్టీలు అధికారంలోకి వస్తే ఈ 30 రోజుల కస్టడీ కేసు ఆధారంగా దక్కలో వేసి అనర్హత వేటు వేస్తారన్నారు.






**పెట్టుబడిదారి లక్షణాల్లో భాగమే ఈ కుట్రలు**

ఈ బిల్లు మోడీ బుర్రలో పుట్టిన ఆలోచనో... అమితే చేస్తున్న కుట్రో... ఏ సుప్రీంకోర్టో చేస్తున్న గారడీ కాదని పెట్టుబడిదారుల సహజ లక్షణమే ఇదని తమ్మినేని అన్నారు. ఈ విషయాన్ని 160 సంవత్సరాల క్రితమే మారి చెప్పాడని తెలిపారు. "పెట్టుబడిదారి సమాజం ప్రజాస్వామ్యాన్ని, ఓటుహక్కును, పార్లమెంట్ను, చట్టాన్ని, కోర్టును తన ప్రయోజనాలకు, కార్పొరేట్ శక్తుల లాభాలకు ఉపయోగ పడేంతకాలం ఉపయోగించు కుంటుంది. ప్రజాస్వామ్యంగా గొప్పగా చెప్పుకుంటుంది. ఈ వ్యవస్థలేవీ నాకు ఉ పయోగం పడవను కున్నప్పుడు రద్దు చేసుకుంటూ పోతుంది..' అన్నారు. ఈ ప్రజాస్వామ్య హనాన్ని ఎండగట్టాల్సిన అవసరం ఉండన్నారు. అలా ఎంటగట్టే దమ్ము, ధైర్యం ఉ న్నవారు కమ్యూనిస్టులు అన్నారు. కమ్యూనిస్టుల అవసరం దేశానికి చాలా ఉందన్నారు. దురదృష్టవశాత్తు కమ్యూనిస్టుల శక్తి బలహీనంగా ఉండన్నారు. ఈ వైరుధ్యాన్ని అధిగమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దొంగల కోటయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

**జాలీ దయ లేనివాడు కమ్యూనిస్టే కాదు...**

కమ్యూనిస్టులను మించిన మానవతావాదులు ఎవరూ లేరన్నారు. కమ్యూనిస్టుల పై బూర్జువపార్టీలు జాలి, దయ లేని మనుషులుగా తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు.. మనుషులందర్నీ ప్రేమించే లక్షణం కమ్యూనిస్టులదన్నారు. పేద, ధనిక, కుల, మత, లింగ తారతమ్యాలు లేని సమానత్వ ధోరణే కదా..! కమ్యూనిజం అన్నారు. కమ్యూనిస్టులు కోపం, ద్వేషం పెట్టుబడిదారి వ్యవస్థపైనే అన్నారు. సమానత్వానికి ఆటంకం కల్పించే పెట్టుబడిదారి సమాజాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కమ్యూనిస్టుకు ఉండాల్సిన సహృద్భావపూరిత లక్షణాన్ని పునికిపుచ్చుకున్న వారే కోటయ్య అని పేర్కొన్నారు. జయాపజయాలు, ఆర్థిక తారతమ్యాలతో నిమిత్తం లేకుండా ఆశయ సాధన కోసం తుదికంటా నిలబడేవారు కమ్యూనిస్టులన్నారు. అలాంటి ఉద్యమ స్ఫూర్తి ఉన్న నేత దొంగల కోటయ్యగారు అని తెలిపారు. అంతకుముందు కోటయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

**ప్రజా సమస్యలపై పోరాడినా 30 రోజుల కస్టడీ కేసు పెట్టొచ్చు:**

**బి.వెంకట్**

ప్రజా సమస్యలపై పోరాడిన నాయకుల పైనా 30 రోజుల కస్టడీ కేసు నమోదు చేయొచ్చని, తద్వారా వారు ప్రజాప్రతినిధిగా ఉంటే అనర్హత వేటు వేయొచ్చని వ్యవసాయ కార్మికసంఘం జాతీయ కార్యదర్శి బి. వెంకట్ తెలిపారు, పోడుభూముల పోరాటాలు చేసినా, ఇండ్లస్థలాల కోసం ఉద్యమించినా, యూరియా కోసం రైతులు రోడ్డెక్కినా ఈ కస్టడీ కేసు నమోదు చేయొచ్చన్నారు. ప్రజా పోరాటాలను అణచడానికి మోడీ ప్రభుత్వం ఈ చట్టం తెచ్చిందన్నారు. రాబోయే ప్రమాదాన్ని గుర్తెరిగే ఇటువంటి చట్టాలను బీజేపీ చేస్తోందన్నారు.

అమెరికా విధానాలతో వ్యవసాయం సంక్షోభంలో పడనుందని, అలాంటి సమయంలో ఉద్యమాలు చేయకుండా ఇటువంటి సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తారన్నారు. అమెరికా నిరుద్యోగాన్ని భారతదేశానికి ఎగుమతి చేయడానికి ప్రయత్నిస్తోండన్నారు. ప్రజా ఉప్పెన లెగిసి ప్రభుత్వాన్ని దిగ్బంధించే రోజులు దేశంలో రాబోతున్నాయన్నారు. దాని ముందు మోడీ, బీజేపీ ఏవీ నిలువలేవన్నారు. మరిన్ని ప్రజా, వర్గపోరాటాలు నిర్వహించటమే కోటయ్యకు నిజమైన నివాకులన్నారు. దొంగల కోటయ్య సంస్మరణ సభ సందర్భంగా నవతెలంగాణ ప్రచురించిన ప్రత్యేక సంచికను తమ్మినేని తదితరులు ఆవిష్కరించారు. ఈ సభలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎం.సాయిబాబు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గవీటి సరళ, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు రాజారావు, పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, దొంగల కోటయ్య కుమారుడు, ఖానాపురం హవేలీ కార్యదర్శి తిరుపతిరావు, అల్లుడు డాక్టర్ అల్లాడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు తగ్గించేదెలా ?

**జరిగిన చోటేమరలా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు**

**రెప్పపాటులో గాల్లో కలిసిపోతున్న ప్రాణాలు**





**ట్రాఫిక్ నిబంధనలపై చర్చనీయాంశంగా మారిన వరుస రోడ్డు ప్రమాదాలు**



**పెనుబల్లి, ఆగస్ట్ 21(జనం సాక్షి ):** ఒకే ప్రదేశంలో జరిగినచోటే మరలా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు గాల్లో కలిసిపోతున్న ప్రాణాలు భయాందోళనలో గ్రామస్తులు, ఒక జాతీయ రహదారి మరో రాష్ట్రీయ రహదారి కూడలిగా ఉండే పెనుబల్లి - వి.ఎం బంజర్ గ్రామాలు ప్రమాదాలకు నిలయంగా మారాయి. యూ టర్న్ లు ఉన్న చోటే టీ-జంక్షన్లు ఉండటం వలన ప్రమాదాలు సంభవిస్తున్నట్లు పలువురు చెప్తున్నారు. పెనుబల్లి మండలంలింగగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి గురువారం కొత్తగూడెం రోడ్ పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాల వద్దసైకిల్ పై రోడ్డు దాటుతుండగా మరోవైపు నుండి వేగంగా వస్తున్న కారు సైకిల్ ని బలంగా ఢికొనడంతో సైకిల్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు, గతంలో ఇదే ప్రదేశంలో ఎన్నో ప్రమాదాలు జరిగి చనిపోయిన వాళ్ళు ఉన్నారు, అంగవైకల్యం బారిన పడిన వాళ్ళు ఉన్నారు,గత ఏప్రిల్ నెలలో ఇదే ప్రదేశంలో ఇదే విధంగా రోడ్డు దాటుతుండాగా జరిగిన ప్రమాదలో మంచి భవిష్యత్తు ఉన్న విద్యార్థి దుర్మరణం పాలయ్యాడు, పెనుబల్లి మండలం చౌడవరం గ్రామానికి చెందిన వి ఎం బంజర్ హై స్కూల్ విద్యార్థి మరణం ఎంతోమందిని కలచివేసింది. రోడ్డు ప్రమాదాలకు కారణాలేమిటనేది చర్చనీయాంశంగా మారింది, గురువారం లింగగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి మరణంతో ట్రాఫిక్ నిబంధనలపై చర్చలు మొదలయ్యాయి, ఆ పేద ఆదివాసి విద్యార్థిని బతికించేందుకు ఎంతోమంది ఆర్థిక చేయూతనందించినా ప్రాణం దక్కలేదు. రోడ్డు ప్రమాదాల మూలంగా కొంతమంది మరణించడం మరి కొంతమంది జీవితకాలం అంగవైకల్యంగా మారడం సంభవిస్తుంది. యూ టర్న్ లు, టీ జంక్షన్లు, కాలువలు,వాగులకు అడ్డంగా నిర్మించిన బ్రిడ్జిలు వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని,ఎక్కడికక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్ బోర్డు కూడా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. పోలీసు, ఆర్ అండ్ బీ అధికారులు సంయుక్తంగా ఆలోచిస్తేనే ఈ సమస్యకు పరిష్కారం దొరుకు తుందని చాలామంది అభిప్రాయపడుతున్నారు. ప్రజలకు కూడా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. పెనుబల్లి, వి.ఎం. బంజర్ గ్రామాల వద్ద కొత్తగూడెం,తిరువూరు రోడ్డులలో జాతీయ రహదారి మధ్యలో ఇనుప గ్రిల్ తో నిర్మించిన కంచె వలనే కొన్ని ప్రమాదాలు జరుగుతున్నాయని అభిప్రాయం వ్యక్తమవుతుంది. వాహనాలపై ప్రయాణించే వారికి ఆ కంచె అయోమయంగా కనపడటం వల్ల క్రాసింగుల వద్ద ప్రమాదాలకు దారితీస్తుంది,రోడ్డు క్రాసింగ్ వద్ద సూచి బోర్డు లేకపోవడంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి, హైవేల పక్కన పాఠశాలలు, కళాశాలలు, వైద్యశాలలు, ప్రభుత్వ కార్యా లయాలు, దేవాలయాలు ఉన్న ప్రాంతాలలో డివైడర్లు ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సూచి బోర్డులు పెట్టడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు, వీరి నిర్లక్ష్యానికి కారణం ఎందరో బ్రతుకులు ప్రమాదాల బారిన పడి గాలిలో కలిసిపోతున్నాయి, నిరంతరం హైవే మీద భారీ వాహనాలు అతివేగంగా వస్తూ పోతుంటాయి, ఇదే సమయంలో రోడ్డు క్రాసింగ్ ల వద్ద సూచి బోర్డు లేకపోవడంతో సైకిళ్ల పై వెళ్లే ప్రజలు, విద్యార్థులు, రోడ్డు దాటే సమయంలో సూచి బోర్డులు లేకపోవడంతో వాహనాల రాకపోకలు గమనించలేకపోయి ఘోర రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్ క్రాసింగ్ ల వద్ద సూచి బోర్డులను ఏర్పాటు చేసి ఘోర ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## పిల్లల కోసం ప్రత్యేక ఆధార్ డ్రైవ్

**పెనుబల్లి, ఆగస్ట్ 21(జనంసాక్షి):** పెనుబల్లి మండలానికి చెందినపిల్లల కొత్త ఆధార్ తో పాటు అప్డేట్ కోసం గురువారం ప్రత్యేక డ్రైవ్‌ను ఏర్పాటు చేశారు. పెనుబల్లి మండల కేంద్రంలో మండల విద్య శాఖ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పిల్లల కోసం ప్రత్యేకంగా ఆధార్ నమోదు ఆధార్ అప్డేట్ సెంటర్ ను ప్రారంభించారు, మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు తమ పిల్లల ఆధార్ నమోదు చేసుకోవాలని ఈ సేవను ప్రతి ఒక్కరు సధ్వినియోగం చేసుకోవాలని ఎంఈఒ సత్యనారాయణ కోరారు.

## గణేష్ మండపాలకు ముందస్తు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరి



**మధిర, ఆగస్టు 21 జనంసాక్షి:** ఎర్రుపాలెం, బోనకల్, మధిర, మండలంలోని గ్రామాల్లో గణేష్ మండపాలను ఏర్పాటు చేయాలనుకునే ప్రతి ఒక్కరూ ముందుగానే పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా పొందాలని సీ ఐ డి.మధు స్పష్టం చేశారు. మండపం ఏర్పాటు చేసే స్థలదాత అంగీకార పత్రం, విద్యుత్ శాఖ అనుమతి పత్రాలు తప్పనిసరిగా పోలీస్ శాఖకు సమర్పించా లన్నారు. వినాయక మండపాల వద్ద డిజె సౌండుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రజలంతా నియమ నిబంధనలను గౌరవిస్తూ పోలీస్ శాఖను సంప్రదించి మాత్రమే మండపాలు ఏర్పాటు చేయాలని సి ఐ, డి.మధు కోరారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని ఆయన హెచ్చరించారు.



## ఘనంగా అఖండ మహా మృత్యుంజయ యాగం

**చౌటుప్పల్, ఆగస్టు 21 (జనంసాక్షి):** పట్టణ కేంద్రంలోని సోమనాథ క్షేత్రంలో ప్రతి నెల నిర్వహించే మాస శివరాత్రి వేడుకల్లో భాగంగా గురువారం అఖండ మహా మృత్యుంజయ యాగాన్ని నిర్వహించారు. మాజీ కౌన్సిలర్లు కామిశెట్టి శైలజ భాస్కర్ గుప్తా, సంద గళ్ళ విజయ సతీష్ గౌడ్ లు సోమనాథ క్షేత్రం నిర్వాహకులకు వెండి పాదుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బడుగు మాణిక్యం, వేముల నరసింహ, గట్టు ప్రభాకర్, అప్పిడి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

సూచించారు.అంతకు ముందు భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, విశ్వ ,కృపాకర్ , రుక్మారావు, రాజేశ్వరరావు, నరసింహారావు,పాండురంగ చారి,విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు కారింగుల ఉపేందర్,విజయ్ కృష్ణ,షేక్ ఫరూక్,రవిచంద్ర మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

## రైతులకు అవసరమైన యూరియా అందించాలి

**సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి**



**వేములపల్లి ఆగస్టు 21 జనంసాక్షి:** మండలంలో యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టి అవసరమైన యూరిన్ అందించాలని సిపిఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయశాఖ ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్ల ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. జలాశయాలలో సమృద్ధిగా నీరు ఉండడంతో ఆయకట్టు కింద పూర్తిగా సాగులోకి వచ్చిందన్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నాటు వేసిన పంటలు నెల రోజులు దాటుతున్నప్ప టికీ యూరియా వేయక పోవడం వల్లవరిపంటలు దెబ్బతింటున్నాయన్నారు. రైతులు రోజులతరబడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద యూరియా కోసం పడికాపులు కాయాల్సి వస్తుంద న్నారు. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మండలంలో సాగు విస్తీర్ణానికి అనుగుణంగా యుద్ధ ప్రాతిపది కన మండలంలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు, ఫర్టిలైజర్ షాపులకు యూరియా సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో రైతులతో కలిసి సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రేమిడాల బిక్షం, వల్లమల్ల ఎల్లయ్య, బ్రహ్మచారి, బొమ్మగాని సీనయ్య, పాలకూరి రాములు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే వేముల

**రామన్నపేట, ఆగస్టు 21 (జనంసాక్షి):** మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన సింగనబోయిన నరేష్ గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని జిల్లా నాయకులు పూస బాలకిషన్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి 2,50,000 రూపాయలు ఎల్ వో సి ని బాధిత కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. అదేవిధంగా గత రెండు నెలల క్రితం కూడా ఎల్వోసి ద్వారా 2,50,000 రూపాయలు అందజేశారని కుటుంబ సభ్యులు తెలిపారు. నరేష్ ట్రీట్మెంట్ కు ఇంకా కూడా సహకరిస్తామని ఎమ్మెల్యే వారి కుటంబ సభ్యులకు హామీ ఇచ్చారని తెలిపారు. ఆరోగ్య సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, వెంటనే పరిష్కారం సాధించడంలో ఎమ్మెల్యే పాత్ర ప్రశంసనీయం అని వారి కుటుంబ సభ్యులు వేముల కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి,మాజీ ఎంపీటీసీ లు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, రెహన్ నాయకులు గోదాసు పృథ్వి రాజ్, ఎండీ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా బీసీ లందరూ పెద్ద ఎత్తున తరలిరావాలి

## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

**మిర్యాలగూడ, ఆగస్టు 21 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య హైద్రాబాద్ ఇందిరా పార్కు లో నిర్వహించే బీసీల సత్య గ్రహం దీక్షకు బీసీలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని మిర్యాల గూడలో బీసీ యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలను రాజకీయ పార్టీలు నేటికి మోసం చేస్తూనే ఉన్నాయని, ప్రస్తుతం అన్ని రాజకీయ పార్టీలు బీసీల గురించి గళం విప్పు తున్నప్పటికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42% స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల గురించి ఎందుకు చట్టం చేయలేకపోతు న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ రాజకీయ పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయి తప్ప బీసీలకు



న్యాయం జరిగే దిశగా ఏ ప్రభుత్వం కూడా శాశ్వత పరిష్కారం తీసుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు బీసీలు అంటే రాజకీయ పార్టీలకు ఓట్లు వేసే ఓటు బ్యాంకు గానే పార్టీలు బీసీలను చూస్తా ఉన్నాయి జనాభాలో అత్యధికంగా ఉన్నటువంటి బీసీలకు విద్యా ,ఉద్యోగ ,రాజకీయ రంగాలలో జనాభాకు తగ్గట్టుగా ప్రభుత్వాలు ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని అన్నారు బీసీలపై కపట ప్రేమ చూపి బిసి లను మోసం చేస్తున్న రాజకీయ పార్టీలకు భిన్నంగా ఈనెల 25న బీసీల కోసం 50 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ .కృష్ణయ్య ఇందిరాపార్కు లో సత్యాగ్రహ దీక్ష కు పిలుపునివ్వడం జరిగింది ఈ దీక్షకు బీసీ లందరం పార్టీలకు అతీతంగా హాజరై బీసీ రిజర్వేషన్ల సాధనకు ప్రతి ఒక్కరు కలిసి పోరాటం చేసే సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో.. ఎర్రబెల్లి గంగాధర్, బోయిన ఉపేందర్, శ్రీకాంత్, నరేష్, సతీష్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎం ఎల్ ఏ సండ్ర





**పెనుబల్లి, ఆగస్ట్ 21 (జనంసాక్షి)** సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గురువారం పెనుబల్లి గ్రామానికి చెందిన బుర్రి శ్రీను నాన్సీ వివాహ వేడుకకు హాజరైనూతన దంపతులను ఆశీర్వదించారు, అనంతరం ఇదే గ్రామానికి చెందిన జీనుగు ప్రేమానందం ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో ప్రేమానందం నివాస గృహంలో సండ్ర పరామర్శించారు, సండ్ర వెంట మాజీ ఎంపీటీసీ పెనుబల్లి మండల బి.ఆర్.ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్ బాబు, జిల్లెల్ల వెంకటేశ్వర్లు, మద్దెల పుల్లయ్య, మాజీ సర్పంచ్ తావు, మాజీ వైస్ సర్పంచ్ పాలెం నాగేశ్వరావు, మద్దెల జ్యోషి, వేము పాపయ్య, గౌస్, బెజవాడ కోటి స్వామి,మద్దెల వేణు పాల్, ఉబ్బన కోటి, మద్దెల మధు, వేల్పుల సుజన్ రావు, వాడపల్లి బాలస్వామి, రాగి అభిషేక్, పంతంగి రాజు తదితరులు ఉన్నారు.

# మునుగోడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో "యువ వికాసం" కార్యక్రమం

**మునుగోడు ఆగస్టు 21 (జనంసాక్షి):** మునుగోడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మదన్మోహన్ రెపాల అభ్యుదయ మానస పుత్రిక కార్యక్రమం, క్లబ్ అధ్యక్షుడు ఎంజేఎఫ్ లయన్ నారబోయిన రవి ఆదేశాల మేరకు గురువారం నాడు"యువ వికాస్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల %డ% జూనియర్ కళాశాల,మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల %డ% కళాశాల (కమ్మగూడెం) లో జరిగింది. విద్యార్థినులకు ఆత్మవిశ్వాసం,వ్యక్తిత్వ వికాసం,లక్ష్య సాధనపై ప్రేరణాత్మక ఉపన్యాసాలు అందించడంతో పాటు, వారితో ప్రత్యేకంగా ఇంటరాక్షన్ నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేశారు. మోటివేషనల్ స్పీకర్స్







లయన్ పూర్ణ శశికాంత్, లయన్ దీపికా మామిడిపల్లి విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలపై చర్చిస్తూ,సమయం విలువ, కష్టపడి చదివే అలవాటు, ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవడం,టీమ్ వర్క్ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు సూచన చేసారు. మీరందరూ చదువులో,క్రీడల్లో,సాంఘిక సేవలో ప్రతిభ చూపితే సమాజం అభివృద్ధి చెందుతుందనీ యువ వికాసం కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలనీ పిలుపునిచ్చారు. అలాగే ముఖ్య అతిథిగా హాజరైన డిస్ట్రిక్ట్ ఛైర్మన్ %డ% క్లబ్ ఎక్స్టెన్షన్ కో-చైర్మన్ పీఎంజేఎఫ్ లయన్ యర్రమాద శ్రీనివాస్ మాట్లాడుతూ లీడర్‌షిప్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నాలజీ వినియోగం, సర్వీస్ మైండ్‌సెట్ వంటి అంశాలపై విద్యార్థులను దృఢంగా ముందుకు నడిపేలా సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల ప్రధాన అధ్యాపకురాళ్ళు, పుష్పలత,సంధ్య రాణి ల సహకారాన్ని క్లబ్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ మిర్యాల వెంకటేశ్వర్లు,కార్యదర్శి లయన్ పాలకురి నరసింహ,మిర్యాల వెంకటేశం,మిర్యాల శ్రీనివాసులు,నారబోయిన సుధాకర్,రావిరాల కుమార స్వామి,రెండు పాఠశాల, కళాశాలల అధ్యాపక బృందం,తదితరులు పాల్గొన్నారు.

# బ్లడ్ డొనేట్ చేసిన వారికి మంత్రి ఉత్తమ్ చేతులు మీదుగా రిపోర్ట్స్ అందజేత



**హుజూర్ నగర్, ఆగస్టు 21 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా బ్లడ్ డొనేట్ చేసిన వారికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా రిపోర్ట్స్ అందజేశారు. గురువారం మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని 2, 7, 14 వ వార్డ్ నుంచి 45 మంది యువకులు డోనర్స్ గా బ్లడ్ ఇచ్చిన వారికి రెడ్ క్రాస్ వారు బ్లడ్ డోనర్స్ కి మంత్రి చేతుల మీదుగా రిపోర్ట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున, పట్టణ వైస్ ప్రెసిడెంట్ కోలపుడీ యోహాన్, ఉపాధ్యక్షులు కోడి ఉపేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట నియోజకవర్గ సాధనకు ఉద్యమించాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం

**రామన్నపేట, ఆగస్టు 21 (జనంసాక్షి):** రామన్నపేట నియోజకవర్గం సాధనకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఉద్యమించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం పిలుపునిచ్చారు. గురువారం స్థానిక రహదారి బంగ్లాలో బిజెపి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గతంలో నియోజకవర్గ సాధనకు ఢిల్లీ నేతలను కలిసి ఏర్పాటుకు ప్రయత్నాలు చేయడం జరిగిందని, నేడు రామన్నపేట నియోజక వర్గానికి పూర్వవైభవం తీసుకువచ్చే విధంగా రాజకీయాల కతీతంగా అందరూ ఈ ఉద్యమంలో భాగస్వాములై సాధించే వరకు అహర్నిశలు కృషి చేయాలని కోరారు. రామన్నపేట నియోజకవర్గం 1952 లో ఏర్పడినప్పటి నుండి నియోజకవర్గం వారు ఎమ్మెల్యేలు, మంత్రులుగా కొనసాగడం జరిగింది. నియోజకవర్గం పునర్విభజన కార్యక్రమం దేశవ్యాప్తంగా సర్వే జరుగుచున్నది. ఈ అవకాశం డిసెంబర్



2026 వరకు ఒక నివేదిక పంపే అవకాశం ఉన్నందున ఈ ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత వాసిగా మీ అందరిని కలుపుకొని ఢిల్లీ వరకు ఈ పోరాటాన్ని తీసుకెళ్లి నియోజకవర్గం సాధించే వరకు విశ్రమించనని తెలిపారు. రామన్నపేట రైల్వే స్టేషన్ లో గతంలో నిలిపిన రైళ్ళను మల్ల యధావిధిగా నిలుపుదల కొనసాగించేందుకు ఈ ప్రాంత వాసులతో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మళ్ళీ అట్టి రైళ్లను నిలిపే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు పిఏసిఎస్ డైరెక్టర్ కన్నేకంటి వెంకటేశ్వరాచారి, కొమ్ము యాదయ్య, సిందం లింగయ్య, కట్కూరి బిక్షపతి, కూనూరు సుధాకర్, నకిరేకంటి సుదర్శన్, గుండాల అంజయ్య, ఏలూరి రవి, యాదాసు లక్ష్మణ్, శుభకోటి శశి కృష్ణా చారి, ఊట్కూరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా వినాయక ఉత్సవాలు జరుపుకోవాలి

### ఎస్సై రామ్మూర్తి



**చింతపల్లి, ఆగస్టు 21(జనంసాక్షి)**
వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణం లో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపారు.. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని 34 గ్రామపంచాయతీలలో గణేష్ ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు పోలీస్ శాఖ రూపొందించిన ప్రత్యేక పోర్టల్లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఎస్ ఐ ముత్యాల రామ్మూర్తి కోరారు..పోలీస్ స్టేషన్ లో మండల వ్యాప్తంగా గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయుటకు ముందస్తుగా సమాచారం తీసుకుంటే మానిటరింగ్ చేయడం చాలా సులభరం అవుతుందని అన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి డీజేలకు అనుమతులు లేనందున నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు.మండపాల దగ్గర రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు స్పీకర్ల ను వినియోగించరాదని అన్నారు..

## గ్రామదేవతలకు ఊర బోనాలు..



**కనగల్, ఆగస్టు 21(జనం సాక్షి)**
మండలంలోని పొనుగోడు గ్రామంలో ఊరదేవతలకు ఇంటింటి బోనాలను ఘనంగా తీసి ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. ముత్యాలమ్మ, కట్ట మైసమ్మ, ఎల్లమ్మ, పోతురాజు, బొడ్రాయి, పెద్దమ్మ,, నాగులమ్మ, ముత్యాలమ్మ, దేవతలకు గ్రామ ప్రజలు అమ్మవార్లకు వడి బియ్యం, పట్టు వస్త్రాలు, సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు.



### 15 ఏళ్ల తర్వాత పేద ప్రజల సొంతింటి కల

## నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం

### స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి రూరల్, ఆగస్టు 21 (జనంసాక్షి)**
భువనగిరి మండలంలోని బండ సోమారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పట్టు వస్త్రాలను పెట్టిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,గృహ ప్రవేశం చేసిన లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఇండ్లు లేక అవస్థలు పడుతున్న మాకు రేవంత్ రెడ్డి సర్కారు మా సొంతింటి కలను నెరవేర్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు చుక్క స్వామి, మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ నానం కృష్ణ, పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై కళా ప్రదర్శన

**మునగాల, ఆగష్టు 21 (జనంసాక్షి):**
జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై తెలంగాణ సాంస్కృతిక సారధి వెన్నెల నాగరాజు కళాబృందంచే తాడువాయి, కలకోవ గ్రామాలలో గురువారం కళా ప్రదర్శన నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన, మరుగుదొడ్డి నిర్వహణ, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల అవసరత, పారిశుద్ధ్యం అవగాహనపై కళాజాత బృందంచే పాటల ద్వారా, మాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్, డాక్టర్ వైష్ణవి డాక్టర్ వినయ్, తాడ్వాయి పంచాయతీ కార్యదర్శి రామ్ నాయక్, కలకోవ పంచాయతీ కార్యదర్శి సైదులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## న్యూ బ్రిలియంట్ గ్రామర్ స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




**భువనగిరి రూరల్, ఆగస్టు 21 (జనంసాక్షి)**
మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో న్యూ బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి, గోపికల వేషధారణలో చిన్నారులు చూడముచ్చటగా కనువిందు చేశారు. అనంతరం నిర్వహించిన ఉట్లోత్సవంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశం, వైస్ ప్రిన్సిపల్ సంధ్యారాణి, టీచర్లు రాధిక, దీప, శ్రీలత, నిర్మల, మౌనిక, సంధ్య, హేమలత, వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ మండపాలకు విద్యుత్ కొరకు

## విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరి

**❑అనుమతి లేని మండపాలకు విద్యుత్ నిలిపివేత ❑కరెంటు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన ❑విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ విద్యాసాగర్**

**దేవరకొండ, ఆగస్టు 21 (జనంసాక్షి)**



Circle: ________ Division: ________ Section: ________

| | | |
|---|---|---|
| 1. | Name of the Association | |
| 2. | Name of the Organizer | |
| 3. | a) Address of the Ganesh Pandal<br>b) GPS coordinates | |
| 4. | Mobile Number | |
| 5. | Contracted Load (500W/1000W/1500W/ 2000W/ or more (if more Please specify Wattage) | |

This is to certify that the Electrical installations from the Lines are provided by me/ our association and entire responsibility of installation, Control with ON/OFF switch, maintenance, dismantling, safety, security to men and material lies with me/ our association only.

గణేష్ మండపాలలో తొమ్మిది రోజులపాటు విద్యుత్ సరఫరా కోసం సంబంధిత విద్యుత్ శాఖ ద్వారా తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ విద్యాసాగర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. సబ్ డివిజన్ పరిధిలోని ఆరు మండలాలు ( దేవరకొండ, కొండమల్లేపల్లి, చందంపేట, నేరేడు గొమ్మ, డిండి,పీఏ పల్లి మండలాలు) గణేష్ మండపాలకు కావలసిన కరెంటు కొరకు తప్పనిసరిగా ఆయా మండలాల అధికారులచే అనుమతి తీసుకోవాల్సిందిగా మరియు దిగువ ఇవ్వబడిన సమాచారం ఇవ్వాలని కోరారు.

1. అసోసియేషన్ పేరు ,2. ఆర్గనైజర్ పేరు & ఫోన్ నెంబర్
3. జి పి ఎస్ లొకేషన్ ,4. లైటింగ్ కొరకు నాణ్యమైన ఎంసీబీ లు & సర్వీస్ వైర్లను వాడవలెను. ,5. గణేష్ మండపాలకు వాడే కరెంటు లోడ్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకుని లోడ్ చార్జెస్ పే చేయాలని,పైన తెలిపిన సమాచారం ఇవ్వని ఎడల వారికి విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని అన్నారు.ఏదైనా సమస్య ఉంటే తక్షణమే ఆ ఏరియా లైన్మెన్ కు&ఏ ఈ కు ఫోన్ చేసి తెలుపాలని కోరారు. గణేష్ నిమజ్జనం జరిగేంతవరకు కరెంటు పట్ల అప్రమత్తంగా ఉండాలని, మండపాల వద్ద పిల్లల పట్ల జాగ్రత్తలు వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం లేకుండా కరెంటుతో పనిచేయకూడదని సూచించారు.



## సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయండి

### బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్

**మునగాల, ఆగష్టు 21(జనంసాక్షి):**
ఈనెల 25న హైదరాబాద్ నగరంలోని ఇందిరా పార్కులో జరిగే బిసి ఉద్యమ నేత ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో చేపట్టిన సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడుతూ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం విద్యార్థుల ఫ్లీజ్ రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వలన చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, అలాగే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను గుర్తించి భర్తీ చేయాలని, హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను పెంచాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పించాలని ఆయన అన్నారు. బీసీలకు విద్యా ఆర్థిక రాజకీయ రంగాలలో 50% రిజర్వేషన్ సబ్ ప్లాన్ కల్పించాలని, జరిగే సత్యాగ్రహ దీక్షకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్, నరేష్, నవీన్, నాగరాజు, నాగేశ్వరరావు, పరశురాం, మధు, మహేష్, వెంకటేష్, యశ్వంత్ నాయుడు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరికుంట తండాలో భక్తిశ్రద్ధలతో తీజ్ వేడుక

**కొండమల్లేపల్లి, ఆగస్టు 21 (జనంసాక్షి) :**
గిరిజనుల సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అయిన తీజ్ వేడుకలను మండల పరిధిలోని గౌరికుంట తండాలో తీజ్ వేడుకలను గిరిజనులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలలో గిరిజన మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి మొలకల బుట్టలు నెత్తిన పెట్టుకొని తీజ్ వేడుకలలో పాల్గొన్నారు. తీజ్ వేడుకలకు వివిధ ప్రాంతాల నుంచి వారి బంధువులు భారీగా తరలి రావడంతో తండా జనసంద్రమైంది ఉదయం నుంచి రాత్రి వరకు తీజ్ వేడుకలు కొనసాగాయి. చిన్నారుల మొదలు వృద్ధుల వరకు గిరిజనులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. గిరిజన యువతులు తమ ఆచారం ప్రకారం మాజీ ప్రజా ప్రతినిధులకు మొలకలను అందజేసి తీజ్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెళ్లి కానీ యువతులు, చిన్నారులు పట్టు వస్త్రాలు ధరించి బుట్టలను నెత్తిన పెట్టుకొని తండాలో ఊరేగింపు నిర్వహించారు. తమను చల్లగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని గిరిజనులు పూజలు చేశారు. మొలకలున్న బుట్టలను ఎత్తుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు ఉపవాసాలు ఉంటూ ప్రతీ రోజు ఉదయం సాయంత్రం వేళలో ఈ గోధుమలు అలికిన బుట్టలో నీళ్ళు పోస్తూ వాటిని పూజించారు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాన్ని ప్రతిబింభించేలా ర్యాలీలో బ్యాండు వాయిద్యాలు డీజేలను ఏర్పాటు చేశారు. అనంతరం మొలకల బుట్టలను సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వడ్త్య రమేష్ నాయక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ ఎంపిటిసీ రాజు నాయక్, మాజీ సర్పంచ్ రామావత్ రాజేశ్వరి దీప్లాల్, రామావత్ కృష్ణ నాయక్, రామావత్ రమేష్ నాయక్, ఇస్లావత్ అభిషేక్ నాయక్, రామావత్ గిరి నాయక్, రామావత్ జైల్ సింగ్, ఇస్లావత్ సురేష్ నాయక్, రామావత్ జోహార్లాల్, రామావత్ శివ నాయక్, రమేష్, బోడ అశోక్, రామావత్ కృష్ణ నాయక్, తండా యువతి యువకులు, తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నానో యూరియాతో అధిక లాభం

## వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

**కారేపల్లి, అగష్టు21(జనంసాక్షి):**
నానో యూరియాతో రైతులకు అధిక లాభాలు ఉన్నాయని కారేపల్లి మండల వ్యవసాయాధికారి బట్టు అశోక్‌కుమార్ అన్నారు. గురువారం కారేపల్లి సోసైటీ కార్యాయంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్న నిర్వహించారు. పంటలకు నానో యూరియా స్పే చేయటం ద్వారా ఆకు ద్వారా మొక్కకు అందుతుందన్నారు. దీని వలన నత్రజని మొక్కలకు పుష్కలంగా అందుతుందన్నారు. యూరియా ద్వారా నత్రజని అందించే పక్రియ తో 50శాతం నత్రజని గాలిలో కలిసి వృధ్ధా అవుతుంద న్నారు. నానోయూరియా స్పేతో తక్కువ ఖర్చుతో అవుతుందన్నారు. నానో యూరి యా లిక్విడ్ లో పురుగుమందు కలిపి స్పే చేసుకోవచ్చున్నారు. యూరియా కొరత




లేదని, రైతులు యూరియాను అధికంగా నిల్వ చేసుకోవద్దాన్నారు. మండలంలో యూరియా సేల్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వర్షాలతో పంట చేలలో నిల్వ ఉన్న నీటిని తొలగించు కోవాలని సూచించారు. వర్షాలకు దెబ్బతిన్నపంటల ప్రాథమిక సర్వే చేయటం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఏఈవో ఎస్‌కె.మున్నీ, సోసైటీ కార్యదర్శి బల్లు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



# వీరజవాన్ కుటుంబానికి మిత్రుల సాయం

## బావోద్వేగాలను గుర్వైన స్నేహితులు

**కారేపల్లి, అగష్టు21(జనంసాక్షి) :**
జమ్ము కాశ్మీర్ బోర్డర్‌లో వీరమరణం పొందిన వీరజవాన్ బానోత్ అనిల్‌కుమార్ కుటుంబానికి బాల్య స్నేహితులు విద్వాన్ హైస్కూల్ 2009 బ్యాచ్ సభ్యులు రూ. లక్ష అర్ధిక సాయం అందజేశారు. గురువారం అనిల్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన స్నేహితులు తోటి మిత్రుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పిస్తూ భావోద్వేగానికి గుర్వైనారు. అనిల్ వీరమరణం దేశ ప్రజలకు స్పూర్తి దాయకమన్నారు. అనిల్ కుమార్ ధైర్యం ఎల్లప్పుడూ విద్యావాన్ హైస్కూల్ విద్యార్థులకు స్పూర్తిగా నిలుస్తుందన్నారు. ఐక్యత, స్నేహబంధం విలువను విద్వాన్ హైస్కూల్ 2009 బ్యాచ్ సమాజానికి తెలియజేశారు. ఈసందర్భంగా అనిల్ భార్య రేణుకా, 8 నెలల బాలుడు, తల్లిదండ్రులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.



# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాలు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాలు అని బీఆర్ఎస్ పార్టీ నాయకులు మోత్కూరి సందీప్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 22వ వార్డులోని జువ్వి చెట్టు బజారులో బంగారు మైసమ్మ తల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బంగారు మైసమ్మ తల్లి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా భక్తులు అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**రామన్నపేట, ఆగస్టు 21 (జనంసాక్షి):**
రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన గాదె రాములు అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. రాములు కుటుంబానికి ప్రసన్న రత్నాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేమవరం సుధీర్ బాబు సూచన మేరకు ఫౌండేషన్ సభ్యులు మృతదేహాన్ని సందర్శించి పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మండల నాయకులు మిర్యాల మల్లేష్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు జాల అమర్నాథ్ రెడ్డి, గాదె శ్రీకాంత్, గాదె మల్లేష్, బాసాని రాజు,గాదె నవీన్,గాదె నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ సంక్షేమ నిధి స్పూర్తిదాయకం

**చింతపల్లి, ఆగస్టు 21(జనం సాక్షి)**
టీ ఎస్ యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి ఉపాధ్యాయ సమాజానికి స్పూర్తి దాయకమని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ అన్నారు..చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరందాసు యాదగిరి సంస్మరణ సభ మరియు ఆరు లక్షల చెక్ పంపిణీ కార్యక్రమంలో బుధవారం సాయంత్రం హైదరాబాదు మన్నెగూడ లో వారి స్వగృహంలో టీఎస్ యుటిఎఫ్ చింతపల్లి మండల అధ్యక్షులు సిలువేరు నారాయణ అధ్యక్షతన నిర్వహించడం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ కుటుంబ సంక్షేమ నిధి అనేది ఒక్కరి కోసం అందరం- అందరికోసం ప్రతి ఒక్కరం అనే నినాదంతో టీఎస్ యుటిఎఫ్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల కుటుంబాల సంక్షేమం కోసం 2023 మే 2 వ తేదీన ప్రారంబించబడి జూలై 1 నుండి అమలు లోనికి వచ్చింది అని తెలిపారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు మధ్యంతరంగా మరణించిన 44 మంది ఉపాధ్యాయుల కుటుంబాలకు 6 లక్షల చొప్పున రెండు కోట్ల అరవై నాలుగు లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.. అమరజీవి తిరందాసు యాదగిరి విద్యారంగానికి మరియు సంఘానికి చేసిన సేవలను కొనియాడారు, అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ఆరు లక్షల రూపాయల కుటుంబ సహాయ నిధి చెక్కును అందజేశారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి , తెలంగాణ రాష్ట్ర కుటుంబ సంక్షేమ నిధి చైర్మన్ యం రాజశేఖర్ రెడ్డి, టి ఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు, రాష్ట్ర సాంస్కృతిక కమిటీ కన్వీనర్ నల్ల నర్సింహ, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ జిల్లా కన్వీనర్ గేర నరసింహ, జిల్లా కార్యదర్శులు కాశిరెడ్డి కృష్ణారెడ్డి, కోట్ల యాదగిరి, నలపరాజు వెంకన్న, జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ గిరి యాదయ్య, ఆనంద్ బాబు,తిరందాసుయాదగిరి గారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# జిల్లా ఉత్తమ నాయబ్ తహసీల్దార్ అయ్యుబ్ ఖాన్ కు సన్మానం

**దేవరకొండ, ఆగస్టు 21 (జనంసాక్షి):**
79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూ,రెవెన్యూ శాఖలో అత్యున్నతమైన సేవలు అందిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ జిల్లా ఉత్తమ నాయబ్ తహసిల్దార్గా ప్రతిభ కనబరిచినందుకుగాను రోడ్డు మరియు భవనముల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా మహమ్మద్ అయ్యుబ్ ఖాన్ ఉత్తమ నాయబ్ తహసిల్దార్ గా అవార్డు అందుకున్న విషయం విధితమే. ఈ సందర్భంగా ఆర్డీవో రమణారెడ్డి, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మహమ్మద్ యూనుస్ ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం చేశారు.జిల్లా ఉత్తమ నాయబ్ తహసిల్దార్ గా ఎంపిక కావడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. అవార్డు బాధ్యతను మరింత పెంచాయని,ఈ పురస్కారం రావడం సంతోషంగా ఉందని అయ్యుబ్ ఖాన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రామ్ సింగ్, అంజత్, ఇలియాస్ పటేల్,అథిఖ్, దస్తగీర్, ముజ్జు, ఏక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతలమయమైన రోడ్డుపై వరి నాట్లు వేసి వినూత్న నిరసన

**చౌటుప్పల్, ఆగస్టు 21 (జనంసాక్షి):**
మండల పరిధిలోని జైకేసారం గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం పోరబాట కార్యక్రమం నిర్వహించారు. ఎల్లంకి అడ్డరోడ్డు నుండి నేలపట్ల



వరకు ఉన్న గుంతల మయమైన రోడ్డుపై వరి నాట్లు వేసి వినూత్నంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరు కిష్టయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పాలకవర్గం లేకపోవడం వల్ల పారిశుద్ధ్య సమస్యలు పేరుకుపోయాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించి, గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. నిధులు లేకపోవడంతో గ్రామ పంచాయతీలు సమస్యల నిలయాలుగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎల్లంకి అడ్డరోడ్డు నుండి నేలపట్ల వరకు ఉన్న రోడ్డు ఆకాల వర్షాలకు గుంతలమయంగా మారడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరారు. గ్రామంలో కుక్కల బెడద ఎక్కువైందని, వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ, సీపీఎం గ్రామ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు బోదాస్ వెంకటేశం, సీపీఎం నాయకులు మాడగోని మారయ్య, పల్లె శివకుమార్, పొట్ట సాంబశివులు, నక్క లక్ష్మయ్య, వనం విజయ్ కుమార్, బోదస్ సుధాకర్, పల్లె రానమ్మ, సమిరెడ్డి రాణమ్మ, నక్క సత్తమ్మ, కోర్పూరి స్వప్న, నక్క నరసింహ, కొప్పుల వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి తగ్గుముఖం

రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు అప్రమత్తమై సహాయ కార్యక్రమాలలో పాల్గొనటానికి సిద్ధమయ్యారు. అదేవిధంగా పెరుగుతూ గురువారం ఉదయానికి 51.20 అడుగులకు చేరుకొని సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు 51.90 అడుగుల చేరుకొని మూడు గంటలపాటు స్థిరంగా ఉండటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. భద్రాచలం వద్ద 13, 66, 298 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు ప్రవహిస్తున్నది. గురువారం ఉదయం భద్రాచలం నుండి చత్తీస్గడ్ వెళ్లే నేషనల్ హైవే గుండాల రాయనపేట మధ్యగల రోడ్డు గోదావరి బ్యాక్ వాటర్ వల్ల చతిస్గడ్ ఒరిస్సా ఆంధ్ర ప్రాంతాలకు రహదారి బంద్ అయింది. అదేవిధంగా భద్రాచలం నుండి చర్ల వెంకటాపురం వాజేడు మీదుగా ఛత్తీస్గడ్ వెళ్లే మరో రోడ్డు దుమ్ముగూడెం మండలం తూర్పుగోదావరి వద్ద ఈ ప్రాంతానికి కూడా రహదారి సౌకర్యం బంద్ అయింది. అదేవిధంగా భద్రాచలం వద్ద స్నాన ఘట్టాలు పూర్తిగా వరద నీటితో మునిగిపోవడంతో భక్తులు లను గోదావరి స్నానానికి అనుమతించడం లేదు. అంతేకాకుండా భద్రాచలం కరకట్టకు ఉన్న వద్ద స్లూయిస్ వద్ద బ్యాక్ వాటర్ పట్టణంలోకి ప్రవేశించకుండా మోటార్లు గురించి ఎప్పటికప్పుడు తిరిగి గోదావరిలోకి పంపింగ్ చేస్తున్నారు. ఇప్పటికే వరద సహాయక కార్యక్రమాలలో పాల్గొనటానికి రెండు లాంచీలను అధికారులు సిద్ధం చేశారు. అలాగే భద్రాచలం సబ్ కలెక్టర్ ఆఫీస్ ఐటీడీఏ పీవో ఆఫీస్ కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ సైతం ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. భద్రాచలం దేవాలయానికి అనుబంధంగా ఉన్న పాఠశాల రామాలయానికి వెళ్లే రహదారులు సైతం నీటిలో మునిగిపోయాయి. అలాగే సీతమ్మ వాగు విస్తృతంగా ప్రవహించడం వల్ల నార చీరల ప్రాంతం సీతమ్మ వారి సంచరించిన ప్రాంతాలు మునిగిపోయాయి. గురువారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గోదావరి కరకట్ట ప్రాంతంలోనూ, ముంపుకు గురయ్యే ప్రాంతాలలో పర్యటించారు.



# ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు

## సూర్యాపేట టౌన్ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
రోడ్డు ప్రమాదాల నియంత్రణకు జిల్లా కేంద్రంలోని ఈనాడు జంక్షన్, చర్చి కాంపౌండ్, పూల సెంటర్ నల్లల బావి, వాణిజ్య భవన్, కుడకుడ రోడ్డులో అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు.జిల్లా కేంద్రంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ప్రమాదాల నియంత్రణ కొరకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా పాఠశాలలు, ముఖ్యమైన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పశువులను రోడ్లపైకి విడిచిపెట్టరాదని సూచించారు.ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు.

# ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## ఆగస్టు 23న హైదరాబాదులో మహాధర్నా విజయవంతం చేయండి : యు ఎస్ పి సి యాదాద్రి జిల్లా స్టీరింగ్ కమిటీ

**భువనగిరి, ఆగస్టు 21 (జనంసాక్షి)**
ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్ పి సి) ఆధ్వర్యంలో హైదరాబాద్ ధర్నా చౌక్ లో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు స్టీరింగ్ కమిటీ సభ్యులు ప్రకటించారు . జూనియర్ కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యుయస్‌పిసి జిల్లా స్టీరింగ్ కమిటి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినప్పటికి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. మేనిఫెస్టోలో పొందుపరచిన ఎన్నికల హామీలను అమలు పరచడం లేదు. నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలన్నారు. ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి. ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, డిఎడ్, బిఎడ్ అర్హతలున్నప్రతి యస్‌జిటికి పియస్‌హెచ్‌యం ప్రమోషన్‌కు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఒ 2,3,9,10 లను రద్దు చేసి జిఒ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్, గిరిజన సంక్షేమ, ఎయిడెడ్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి అనేక మార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికి మంత్రులు, ఆఫీసర్ల కమిటీలు వేసినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గత నెలలో దశలవారీ ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని యుయస్‌పిసి నిర్ణయించిందన్నారు.జులై 23, 24, 25 తేదీలలో మండల తహసీల్దార్ల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి మెమోరాండాలు సమర్పించామని, రెండవ దశలో ఆగస్టు 5న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు



నిర్వహించి జిల్లా కలెక్టర్ ద్వారా వినతిపత్రాలు అందజేశామని అయినా ప్రభుత్వం నుంచి స్పందన లేదన్నారు. అనివార్యంగా ఆగస్టు 23న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు (టిఎస్ యుటిఎఫ్), ఎస్ లక్ష్మీనరసింహారెడ్డి, పొన్నాల సత్తయ్య (డిటిఎఫ్), సిహెచ్ లక్ష్మి (కేజీబీవీ) జై కరుణాకర్, పి దశరథ, ఎం సత్తిరెడ్డి, కే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్నేకల్ హైస్కూల్ విద్యార్థులకు

# దుస్తువులు పంపిణీ

### మండల విద్యాశాఖ అధికారి జి వెంకట్ అభినందించారు



**కామేపల్లి,ఆగస్టు 21 జనంసాక్షి:**
కామేపల్లి మండల పరిధిలోని పోన్నేకల్ హైస్కూల్ నందు విద్యార్థులకు యూనిఫామ్ సంబంధించిన టీ- షర్ట్స్ పంపిణీ చేశారు.దీనికి గాను బర్లగూడెం ఉద్యోగ సంఘం సహకారంతో రూ 20000 మహేందర్ జైన్ కుటు-ంబం రూ 8000 పూర్వ విద్యార్థులు రూ 2000 ల ఆర్థిక సహాయం అందించారు.అదే విధంగా గత సంవత్సరం పదో తరగతి విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ కోటేశ్వరమ్మ ను శాలువ తో సత్కరించడం జరిగింది.పాఠశాల సిబ్బందిని అభినందించారు.ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి వెంకట్,బర్లగూడెం ఉద్యోగ సంఘ అధ్యక్షులు బానోత్ వీరు నాయక్,ప్రధాన కార్యదర్శి పాపాలాల్, సంఘ వ్యవస్థాపకులు బాలు నాయక్,నాయకులు ఎం రామారావు,రవి,పొన్నె కల్ గ్రామ పెద్దలు,వడియాల కృష్ణారెడ్డి,కోదాటి శ్రీనివాస్,అశోక్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సత్యాగ్రహ దీక్షను జయప్రదం చేయండి

**కోదాడ, ఆగస్టు 21 ( జనం సాక్షి):**



ఈనెల 25న ఇందిరా పార్కులో జరిగే బిసి ఉద్యమ నేత ఆర్ కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అన్నారు. ఈనెల 25న హైదరాబాదులోనీ ఇందిరా పార్కు దగ్గర బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కోదాడలో జరిగిన కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం విద్యార్థుల ఫీజ్ రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వలన చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను గుర్తించి భర్తీ చేయాలని హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను పెంచాలని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పించాలని ఆయన అన్నారు. బీసీలకు విద్యా ఆర్థిక రాజకీయ రంగాలలో 50% రిజర్వేషన్ సబ్ ప్లాన్ కల్పించాలని జరిగే సత్యాగ్రహ దీక్షకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్, నరేష్, నవీన్, నాగరాజు, నాగేశ్వరరావు, పరశురాం, మధు ,మహేష్ ,వెంకటేష్, యశ్వంత్ నాయుడు , ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ సత్యనారాయణ మాతృమూర్తి

# ఆకాల మరణం బాధాకరం

### సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగుల అంజన్ గౌడ్..

**కోదాడ, ఆగస్టు 21 (జనం సాక్షి):**
అనంతగిరి మండల జర్నలిస్ట్ బుర్ర సత్యనారాయణ మాతృమూర్తి అనసూయమ్మ గుండెపోటుతో బుధవారం రాత్రి ఆకాల మరణం చెందడం బాధాకరమని సూర్యాపేట మాజీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. కోదాడ మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో గురువారం అనసూయమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించి అధైర్యపరవద్దని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జర్నలిస్టులు కొలిచలం నరేష్, బాలెబోయిన గోపి, గుడిమెట్ల రామకృష్ణ, భానోత్ రవిచంద్ర ఉన్నారు





**గురువారం మధ్యాహ్నం 3 సమయంలో బిల్డర్ రియల్ ఎస్టేట్ వ్యాపారి అయినటువంటి ఆర్టీసీ వెంకటేశ్వరరావు దగ్గర గుమస్తాగా పనిచేస్తున్న తూము అంజయ్య అనే వ్యక్తి మీద భూ తగదా విషయంలో తన్నీరు రాజు , శీను అనే తండ్రి కొడుకులు పదునైన ఆయుధంతో దాడి చేశారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగానే ఉంది అతను పాత ఆరోగ్య హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నాడు. పూర్తి వివరాలు తెలుసుకొని తెలియాల్సి ఉంది. ఖమ్మం జనంసాక్షి**